నిఖిల తంత్రాలు

శ్రీ వారాహి తంత్రం

(శత్రు సంహారిణి, రాజధనము, భూ సంబంధిత, కోర్టువ్యవహారాలకు)

వారాహి దేవి చరిత్ర

హోమ విధానము



- పూజ్య గురువులు మధుసూదన సరస్వతి

mohan PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

నిఖిల తంత్రాలు

శ్రీ వారాహీ తంత్రం

వివిధ స్తోత్రములతో...

రచన, సంకలన వ్యాఖ్యాత

శ్రీ స్వామి మధుసూదన సరస్వతి



పబ్లిషర్స్ :

☎ 246 2565



మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమహేంద్రవరం -533 101.

2017

నిఖిల తంత్రాలు

శ్రీ వారాహీ తంత్రం

వివిధ స్తోత్రములతో...

రచన, సంకలన వ్యాఖ్యాత

శ్రీ స్వామి మధుసూదన సరస్వతి

కాపీలకు :

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమహేంద్రవరం -533 101.

www.Granthanidhi.blogspot.in

ఈ పుస్తకం కోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది. అయినా పొరపాట్లు జరగటానికి అవకాశం ఉండవచ్చును. మాకు తెలిపిన మలిముద్రణలో సవరించగలవారము.

విషయసూచిక

శ్రీ వారాహీశక్తి

(ఉన్మత్త భైరవుడు క్షేత్రపాలకుడు)

శ్లో॥ కృష్ణవర్ణా తు వారాహీ మహిషస్థా మహోదరీ
వరదా దండినీ ఖడ్గం బిభ్రతీ దక్షిణే కరే ॥
ఖేట పాత్రాభయాన్ వామే సూకరాస్యా లసద్భుజా ॥

తా॥ శ్రీవారాహీ దేవి నల్లని కాంతితో, వరాహముఖంతో, మహిష వాహనం గలదై పెద్దపొట్టతో ఎనిమిది చేతులు (అష్టభుజ) కలిగి ఉంటుంది.

కుడివైపు క్రింది నుండి పైకి వరముద్ర, ఖడ్గం, దండం, ఎడమవైపు క్రిందినుండి పైకి అభయముద్ర, వేటకత్తి పాత్ర, నాగలి, హలము, చేతులలో ధరించి ఉంటుంది. (నల్లని రంగు). అందుచేతనే ఈ దేవతను రైతులు, వ్యవసాయం బాగు కొరకు, చీడ,పురుగు పట్టకుండా వ్యవసాయం బాగా పండుటకు, వ్యవసాయానికి రక్షణగాను ఈ అమ్మవారిని పూజిస్తారు. సేనాధిపతులు యుద్ధంలో కాని, మరి ఏ విషయంలోనైనాసరే సైన్యాధ్యక్షురాలుగాను నిల్చుని పోరాడే గుణం ఈ అమ్మవారికి అపారం. అందుకనే రాజులు, మంత్రులు,సేనాధిపతులు, మాంత్రికులు, తాంత్రికులు, శత్రువులుండేవారు, కష్టాలు ఉండే వారు ఈ అమ్మవారిని ఆరాధిస్తారు. అష్టభైరవులలో ఉన్మత్తభైరవ భార్యగాను, వారాహిశక్తిగాను పశ్చిమదిశకు అధిపతిగాను, ఈ వారాహి అమ్మవారు, ఉన్మత్తభైరవుడు పూజలందు కుంటున్నారు.

మన్త్రమ్ :

ఓం వారాహి! సర్వతో మాం రక్ష రక్ష

దుర్గే హుం ఫట్ స్వాహా॥

గాయత్రి :

మహిషవాహనాయై చ విద్మహే,

దండహస్తాయై చ ధీమహి।

తన్నో వారాహీ ప్రచోదయాత్ ॥



శ్రీ ఉన్మత్త భైరవుడు

శ్లో॥ ఖడ్గం చ ముసలం చైవ ఖేటకం చ కపాలకమ్ ।
త్రినేత్రం వరదం శాంతం కుమారం చ దిగంబరమ్ ॥
హేమవర్ణ ధరం దేవమశ్వవాహనసంయుతమ్ ।
వారాహీశక్తిసహితం వందే చోన్మత్తభైరవమ్ ॥

శ్రీ ఉన్మత్త భైరవస్వామి బంగారం లాగా పచ్చని శరీరచ్ఛాయతో, మూడు కండ్లతో, నాలుగు చేతులతో, దిగంబరుడిగా, వారాహీశక్తితో కూడిన శాంతకుమార రూపంలో, అశ్వారూఢుడై ఉంటాడు.


కుడివైపు క్రింది నుండి పైకి రోకలి, కత్తి ఎడమవైపు పై నుండి క్రిందికి కపాలము, వేటకత్తి ధరించి ఉంటాడు.

ఇలాంటి రూపంతో వరాలు ఇచ్చే ఉన్మత్త భైరవుడికి నేను నమస్కరిస్తున్నాను.

వారాహి, కుబేర ఉపాసకులు ముందుగా ఉన్మత్త భైరవ ఉపాసన చేయాలి. ఈయన అనుగ్రహంతోనే ఈ ఉపాసనలు సిద్ధిస్తాయి. ఈయన వారాహీ స్వరూపుడు, స్వప్నాధిపతి. పశ్చిమ దిశకు ఈయన అధిపతి. కుబేర క్షేత్రపాలకుడు.

ఉన్మత్త గాయత్రి -

దిగంబరాయ విద్మహే, అశ్వవాహనాయ ధీమహి
తన్నో ఉన్మత్తభైరవః ప్రచోదయాత్ ॥



దిగ్బంధన మంత్రం

ప్రతీచ్యాం దిశి ఉన్మత్తభైరవో దేవతా, అశ్వవాహనః, హేమవర్ణః ఖడ్గఖేటక హస్తః, ఉన్మత్తభైరవో బధ్నాతు భైరవ మండలం ॥

ఉన్మత్తభైరవ! షోడశలక్షకోటియోగినీసహిత ఉన్మత్తభైరవ మండలం బంధ బంధ, సపరివారకం సర్వతో మాం రక్ష రక్ష॥

ముందుమాట

వారాహి ఎవరు ?

వారాహి దేవతను రాత్రి వేళలోనే పూజ ఎందుకు చేస్తారు ?

రాత్రివేళల్లో పూజలందుకునే వారాహి దేవత

మన పురాణాల ప్రకారం శక్తికి ఉన్న ఏడు ప్రతిరూపాలే సప్తమాతృకాలు. వీరే బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి. కొన్ని నమ్మకాల ప్రకారం ఎనిమిదో మాతృకగా నారసింహినీ మరికొన్ని సంప్రదాయాలలో తొమ్మిదవ మాతృకగా వినాయకిని ఆరాధించడం జరుగుతోంది. దుష్టశిక్షణ కోసమూ, భక్తులను కాచేందుకు ఈ సప్తమాతృకలు సిద్ధంగా ఉంటారు. వీరిలో ఒకరైన వారాహి విశేషాలు...

వరాహుని స్త్రీతత్వం

పూర్వం హిరణ్యాక్షుడనే రాక్షసుని సంహరించి, భూలోకాన్ని ఉద్ధరించిన విష్ణువు అవతారమే వరాహమూర్తి. ఆ వరాహమూర్తికి ఉన్న స్త్రీతత్వమే వారాహి అంటారు. దేవీ భాగవతం, మార్కండేయ పురాణం, వరాహ పురాణం వంటి పురాణాలలో ఈమె ప్రసక్తి కనిపిస్తుంది. ఆయా పురాణాలలో అంధకాసురుడు, రక్తబీజుడు, శుంభనిశుంభులు వంటి రాక్షసులను సంహరించడంలో ఆమె పాత్ర సుస్పష్టంగా కనిపిస్తుంది.

రూపం

వారాహీ రూపం ఇంచుమించు వరాహమూర్తినే పోలి ఉంటుంది. ఈమె శరీరఛాయను నల్లని మేఘవర్ణంలో ఉన్నట్లు పేర్కొంటారు. సాధారణంగా ఈ తల్లి వరాహ ముఖంతో, ఎనిమిది చేతులతో కనిపిస్తుంది. అభయవరద హస్తాలతో... శంఖము, పాశము, హలము వంటి ఆయుధాలతో దర్శనమిస్తుంది. గుర్రము, సింహము, పాము, దున్నపోతు వంటి వివిధ వాహనాల మీద ఈ తల్లి సంచరిస్తుంది.

ఆరాధన

తాంత్రికులకు ఇష్టమైన దేవత వారాహీమాత. అందుకే ఈమెను రాత్రివేళల్లో పూజించడం కద్దు. వారాహీమాత ముఖ్య దేవతగా ప్రతిష్టించిన కొన్ని ఆలయాలలో దర్శనం సైతం రాత్రివేళల్లోనో, తెల్లవారుజామునో మాత్రమే ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈమె ఆలయాలు ఉన్నప్పటికీ చౌరాసి (ఒడిశా), వారణాసి, మైలాపుర్లలో ఉన్న ఈమె ఆలయాలకు ప్రాధాన్యత ఎక్కువ.

సైన్యాధ్యక్షురాలు

లలితాదేవికి సైన్యాధిపతిగా వారాహిదేవిని వర్ణిస్తారు. అందుకే ఈమె ప్రస్తావన లలితాసహస్రనామంలో కూడా కనిపిస్తుంది. ఆ లలితాదేవి తరఫున పోరాడేందుకే

కాదు, భక్తులకు అండగా ఉండేందుకు కూడా ఒక గొప్ప యోధురాలిగా నిలుస్తుంది వారాహి. ఈమెను ఆరాధిస్తే జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోతాయనీ, శత్రుభయం ఉండదనీ, జ్ఞానం సిద్ధిస్తుందనీ, కుండలినీ శక్తి జాగృతమవుతుందనీ... తరతరాలుగా నిలిచి ఉన్న నమ్మకం. వారాహిదేవి పేర ఉన్న మూలమంత్రాలను, అష్టోత్తరాలనూ పఠిస్తే సకలజయాలూ సిద్ధిస్తాయన్నది భక్తులకు అనుభవమయ్యే విషయం.

వారాహి

పులిని వాహనంగా కలిగి

వరాహ (పంది) ముఖం,

పది చేతులతో వారాహి దేవి.

మంత్రం ఓం హ్రీం వారాహీ హరి ఓం

ఆయుధములు త్రిశూలం, ఖడ్గం

భర్త వరాహ స్వామి

గేదె, సింహం, పులి, గుర్రం

వారాహి దేవి హిందూ మత నమ్మకాల ప్రకారం అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకామెగా, దశమహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. ఈమె వరాహ(పంది) ముఖం కలిగి ఉంటుంది. ఈమెను లక్ష్మీ దేవి స్వరూపంగా కూడా కొందరు కొలుస్తారు. లక్ష్మీదేవి రూపంగా కొలిచేప్పుడు ఈమెను మనిషి రూపంలో పూజిస్తారు. ఈమె వరాహ స్వామి అర్ధాంగి. నేపాల్ లో ఈమెను బారాహి అంటారు.

వారాహి దేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. ఈమెను వామాచారం పాటించే భక్తులు రాత్రిపూట తాంత్రిక పద్ధతులలో పూజిస్తారు. బౌద్ధ మతం వారు కొలిచే వజ్రవారాహి, మరీచి ఈమె ప్రతిరూపాలే అని ఒక నమ్మిక ఉంది.

హిందూ మత నమ్మకాలు

మార్కండేయ పురాణంలోని దేవీ మాహాత్మ్యంలో శుంభ-నిశుంభ వధ కథ ప్రకారం దేవుళ్ళ శరీరాల నుండి వారి స్త్రీ రూప శక్తులు ఉద్భవిస్తాయి. శివుడి నుండి శివాని, విష్ణువు నుండి వైష్ణవి, బ్రహ్మ నుండి బ్రహ్మాణి, ఇలా వరాహ స్వామి నుండి వారాహి ఉద్భవిస్తుంది. వారాహి వరాహ(పంది) రూపంలో చేతిలో చక్రం, ఖడ్గంతో వర్ణించబడి ఉంది.

రక్తబీజుడిని చంపడం కోసం దుర్గా దేవి సప్త మాతృకలతో కలిసి పోరాడుతుంది. ఆ విధంగా అష్టమాతృకలు అయ్యారు. వారాహి (కింది వరుసలో కుడివైపు) ఎరుపు

వర్ణం చర్మంతో గేదె వాహనంగా చేతులలో ఖడ్గం, డాలు, అంకుశం(ములుగర్ర) ఆయుధాలుగా కలిగి ఉంది. దేవీ మాహాత్మ్యంలోని తరువాత జరిగిన కథ ప్రకారం రక్తబీజుడనే రాక్షసుడి సంహారం కోసం దుర్గాదేవి తన దేహం నుండి మాతృకలను సృష్టిస్తుంది. అలా పుట్టుకొచ్చిన మాతృకలతో రాక్షశుడిని, అతని సేనను సంహరిస్తుంది. శుంభుడు దుర్గాదేవిని ద్వంద్వ యుద్ధం కోసం రమ్మని సవాలు చేస్తే, ఆమె తిరిగి మాతృకలను తనలో ఇముడ్చుకుని రాక్షసుడ్ని సంహరిస్తుంది. వామన పురాణాం ప్రకారం మాతృకలు అమ్మవారి రూపమైన చండిక నుండి ఉద్భవిస్తారు. వీపు భాగం నుండి వారాహి పుడుతుంది.

మార్కండేయ పురాణం ప్రకారం వారాహి వరాలనిచ్చే తల్లి, వివిధ దిక్కులను మాతృకలు కాస్తారు అని చెప్పే స్తోత్రంలో ఈమె కాచేది ఉత్తర దిక్కును. ఇదే పురాణంలో ఈమె గేదెను వాహనంగా చేసుకుందని తెలపబడి ఉంది.

దేవీ భాగవత పురాణం ప్రకారం వారాహిని, ఇతర మాతృకలతో పాటుగా, అమ్మవారు సృష్టించారు. అమ్మవారు దేవతలను రక్షించేందుకు ఈ మాతృకలున్నారని తెలుపుతుంది. రక్తబీజుడి కథలో ఈమె వరాహ రూపంలో శవంపై కూర్చొని ఉండి తన దంతాలతో రాక్షస సంహారం కావిస్తుంది.

వరాహ పురాణంలో రక్తబీజుడి కథ తిరిగి ప్రస్తావనకు వస్తుంది. కానీ ఈ కథలో ఒక మాతృక మరో మాతృక నుండి ఉద్భవిస్తుంది. ఈ కథ ప్రకారం వారాహి శేషనాగుపై కూర్చొని వైష్ణవి తరువాత ఉద్భవిస్తుంది. ఈమె ఈ పురాణం ప్రకారం అసూయ అనే వికారానికి అధిదేవత.

మత్స్యపురాణం ప్రకారం ఈమె జననం భిన్నంగా ఉంది. ఈ పురాణం ప్రకారం ఈమె అంధకాసురుడనే రాక్షసుడ్ని సంహరించేందుకు సహాయం కోసం శివుడి ద్వారా సృష్టించబడింది. ఈ అంధకాసురుడు కూడా రక్తబీజుడి లాగానే భూమికి రాలిన ప్రతి రక్తపు బొట్టు నుండి పుట్టుకొస్తాడు.

అమెరికాలోని పొంటియాక్ లో గల పరాశక్తి ఆలయంలో దేవీ వారాహీ అంబిక

దేవీ పురాణం వారాహీ దేవిని విచిత్రంగా వరాహ స్వామికి తల్లిగా (వరాహజననిగా) వర్ణించింది.

విశ్వేశ్వర లింగము ? వారణాసి ? భాగం ?

మనం కాశీ వెళ్ళినప్పుడు తప్పనిసరిగా కాలభైరవుని దర్శిస్తాము. కాలభైరవుని అనుగ్రహం ఉంటే తప్ప కాశీ పట్టణంలోకి ప్రవేశించలేము. ఈ కాలభైరవుడు ఎవరు? ఒకానొకప్పుడు బ్రహ్మగారికి అయిదు తలలు ఉండేవి. శంకరుడికి కూడా అయిదు తలలు ఉండేవి. బ్రహ్మగారికి అహంకారం వచ్చింది. తాను ఈశ్వరుడితో సమానం అని అనుకున్నాడు. శంకరుని ధిక్కరించి మాట్లాడాడు. వెంటనే శంకరుడు

సంకల్పం చేసి కాలభైరవుడిని సృష్టించాడు. ఆ కాలభైరవుడు తన బొటనవ్రేలి గోటితో బ్రహ్మగారి అయిదు తలలలో ఒక తలను పువ్వును గిల్లినట్లు గిల్లేశాడు. ఆయన వారణాసి పట్టణమునకంతటికీ కాపలాదారై ఉంటాడు. కాలభైరవ దర్శనం చేసి విశ్వేశ్వర దర్శనం చేయడం చాలా ఉత్తమం. కాలభైరవ దర్శనం చేసి విశ్వేశ్వర దర్శనం చేయడం పూర్ణత్వమును ఇస్తుంది.

కాశీ పట్టణంలో సూర్యశక్తి ఒకచోట కేంద్రీకృతమై ఉన్నది. దీనిని లోలార్కుడు అని పిలుస్తారు. కాశీలో మనం తప్పకుండా చూడవలసిన ప్రదేశములలో ఇది ఒకటి.

తులసీఘాట్ దగ్గర స్నానం చేస్తే తులసీఘాట్ ఎదురుగుండా ఉన్నగోడ మీద పెద్ద చక్రం ఒకటి ఉంటుంది. ద్వాదశాదిత్యుల శక్తి ఆ చక్రం మీద ఉంది. ఎప్పుడెప్పుడు కాశీ వెడదామా అని తాపత్రయపడి కాశీ వచ్చి వెలసిన సూర్యశక్తి అక్కడ ఉన్న చక్రం మీద ఉన్నది. కనుక దానిని లోలార్కుడు అని పిలుస్తారు. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' ? తులసీ ఘాట్ గోడమీద ఉన్న లోలార్కబింబమునకు, ఆ చక్రమునకు గంగాస్నానం చేసి నమస్కారం చేస్తే ఆరోగ్యం కలుగుతుంది.

కాశీ పట్టణమును వారాహి కూడా రక్షిస్తుంది. రాజేంద్రప్రసాద్ ఘాట్లో స్నానం చేసి ప్రక్కనే ఉన్న ఇరుకు సందులోంచి వెడితే అక్కడ మీకు వారాహి దేవాలయం కనపడుతుంది. వారాహి సరస్వతీ స్వరూపం. అంతేకాకుండా ఆవిడ అమ్మవారి సర్వ సైన్యాధిపతి. అటువంటి వారాహి చీకటి పడగానే కాశీ పట్టణంలో తిరుగుతుంది. ఇక తెల్లవారుతుందనగా ఇంకా చీకటి ఉండగానే మరల దేవాలయంలోకి వెళ్ళిపోతుంది. కాశీ పట్టణంలో వారాహి మూర్తి చాలా ఎత్తు ఉంటుంది. అక్కడ పూజ చేసే అర్చకులు కూడా తెల్లవారు జామున బిక్కుబిక్కుమంటూ వెళతారు. అసలు అమ్మవారిని పైనుంచి క్రిందకు పూర్ణంగా చూడలేరు. అర్చకులు లోపలి వెళ్ళి తెల్లవారే లోపలే పూజ పూర్తిచేసి నైవేద్యం పెట్టేస్తారు. ఆవిడ పగటిపూట పడుకుంటుంది. అమ్మవారిని చూడడానికి వారాహి దేవాలయం స్లాబ్ మీద కన్నములుంటాయి. కొంచెం దూరంగా నిలబడి కన్నంలోంచి చూస్తే వారాహి కనపడుతుంది. మీరు పూర్ణంగా చూడలేరని, అలా చూడడానికి శక్తి సరిపోదని మిమ్మల్ని దేవాలయంలోకి పంపరు. అందుకని మీరు వారాహిని పైన కన్నంలోంచి చూడవలసి ఉంటుంది. వారాహి కదిలే తల్లి. ఆ వారాహీ దర్శనమును మీరు వారణాసీ పట్టణంలో చేస్తే మీ బుద్ధి ఈశ్వరుడి వైపు తిరుగుతుంది. వారాహి వీర్యసమృద్ధిని ఈయగాలిగిన తల్లి. కేవలం కామ్యముచేత నష్టం అయిపోకుండా ఈశ్వరానుగ్రహం వైపు బుద్ధి శక్తిని ప్రవేశపెట్టగలిగిన తల్లి.

కాశీలోని దర్శనీయ స్థలములలో ఆదికేశవుని ఆలయం. ఎన్నో విష్ణ్వాలయములు ఉన్నాయి. కానీ మొట్టమొదట వచ్చి అక్కడ నివాసం ఏర్పరుచుకున్న విష్ణ్వాలయమునకు ఆదికేశవాలయం అని పేరు. దానిని ప్రతివారు దర్శనం చేయాలి.

తరువాత దుంఠి గణపతిని దర్శించాలి. సాధారణంగా గణపతి తొండం కుడివైపుకు తిరిగి ఉంటుంది. కానీ ఒక్క కాశీ పట్టణంలో ఉన్న దుంఠి గణపతి తొం‌డం ఎడమవైపు తిరిగి ఉంటుంది. ఎడమ వైపు తొండం తిరిగి ఉన్నవాడు కాబట్టి దుంఠి గణపతి అని పేరు. దుంఠి గణపతి దర్శనం చేస్తే విఘ్నములు తొలగి సర్వమంగళములు కలుగుతాయి.

అక్కడ హరికేశుడు అనే ఒక యక్షుడు ఈశ్వరానుగ్రహం చేత ప్రమథగణములలో చేరి, ప్రమథగణములకు నాయకుడై రెండవ క్షేత్రపాలకుడిగా ఆ స్థితిని పొందాడు. ఆయన చేతిలో వెండి కట్టుతో ఉన్న బెత్తం పట్టుకుని ఉంటాడు. విభూతి పిండికట్టు పెట్టుకుని రుద్రాక్షలను సవరించుకుంటూ ఉంటాడు. పాపాత్ములకు భయంకరంగా కనపడతాడు. ఈశ్వర భక్తులకు ప్రసన్నమూర్తిగా కనపడతాడు.

కాశీవిశ్వేశ్వర క్షేత్రంలో ఆయన సన్నిధికి దక్షిణంగా ముక్తి మంటపం అని ఒక మంటపం ఉంది. కాశీకి సంబంధించిన చిత్రం ఏమిటంటే విశ్వేశ్వరుడి దర్శనం చేసి అక్కడే ఉన్న గంగలో ఉన్న నీళ్ళు తీసుకు వెళ్లి, ఆయన తలమీద పోసేస్తే చాలు. ఆయనకు ప్రత్యేకంగా తీసుకువెళ్ళనవసరం లేదు. మనం అక్కడి ముక్తి మంటపంలో కూర్చుని ఏదో ఒక శివకథ చెప్పుకుని వారణాసి విడిచిపెట్టాలి అని నియమం. వారణాసి ఊరికే వెళ్లి వచ్చేయడం కాదు. వీలయితే మణికర్ణికా ఘట్టంలో స్నానం చెయ్యాలి.

వారణాసిని గురించి చెప్పుకున్నప్పుడు తప్పకుండా రెండింటిని గురించి ప్రస్తావన చేయవలసి ఉంటుంది. కాశీలో మనం విశాలాక్షి అమ్మవారిని దర్శనం చేస్తాము. ఆ విశాలాక్షి దర్శనం చెయ్యకపోతే కృతఘ్నులం అయిపోతాము.

అక్కడే మహానుభావుడు శ్రీచక్రేశ్వరుడు ఉన్నాడు. కాశీవిశ్వేశ్వరుడి దేవాలయంలోంచి బయటకు వస్తే ఎడమ ప్రక్కన ఒక గుడి ఉంటుంది. ఆ గుడిలోకి లోపలికి వెళితే కుడిచేతి పక్క ఒక లోతు ప్రదేశంలో శివలింగం మీద శ్రీచక్రం వేసి ఉంటుంది. ఆ శ్రీచక్రంతో కూడిన శివలింగమును తన చేత లలితా సహస్ర స్తోత్రమునకు భాష్యం అమ్మవారు వ్రాయించిందని కృతజ్ఞతతో భాస్కరాచార్యులవారు ప్రతిష్ఠ చేశారు. దానియందు అయ్య, అమ్మ కలిసి ఉన్నారు. ఆ శివలింగం దగ్గరకు వెళ్లి నమస్కరిస్తే ఆ తల్లి ఎంతగానో పొంగిపోతుంది.

కాశ్యాంతు మరణాన్ ముక్తిః ? కాశీలో చచ్చిపోతే చాలు మోక్షం వస్తుంది. ఆయుర్దాయం అయిపోయి ఇంకా ఊపిరి అందక ఆయాసంతో కొట్టుకుంటూ ఒళ్ళంతా చెమటలు పట్టేసి అయోమయావస్థలోకి వెళ్ళిపోతున్న స్థితిలో వెళ్ళిపోతున్న వాడు బెంగ పెట్టుకోకుండా ఉండడానికి ఒక చిత్రం జరుగుతుంది. పార్వతీదేవి అటువంటి వాని దగ్గరికి వచ్చి కూర్చుని తన పమిటతో ఆ వెళ్ళిపోతున్న వాడికి

వీస్తుంది. వాడు సేదతీరి ఏ బాధలేని స్థితిని పొందుతాడు. అప్పుడు దుంఠి గణపతి వచ్చి పక్కన కూర్చుని ఊపిరి అందక కొట్టుకుంటున్న వాడి ముక్కు దగ్గర తడిపెడుతూ తన తొండంతో కాసేపు అలా గాలి విసురుతాడు. అపుడు ఆ ప్రాణి ఎంతగానో సేదతీరుతాడు. భ్రుంగి వచ్చి లలాటమునందు పెడతాడు. మంచి సువాసనలతో మారేడు వాసనలతో స్వామివారు వచ్చి నవ్వుతూ చూస్తారు. అలా వెళ్ళిపోతున్న సమస్త పిపీలికాదులకు పర్యంతమునకు స్వామి కుడిచెవిలో ప్రణవమును ఉపదేశం చేస్తాడు. ఇలా కాశీలో సమస్త ప్రాణులు ఆయన యందే చేరిపోతున్నాయి. మన పాపధ్వంసము చేయకలిగిన కాశీ కొన్ని కోట్ల జన్మల పాపములను నశింపజేయ గలిగిన కాశీ మన భరతఖండంలో ఉంది. అది ఎన్నో ప్రాణులు ఈశ్వరునిలో కలిసిపోతున్న దివ్యక్షేత్రం. సర్వ జగత్తు లయం అయిపోతున్నా తాను మాత్రం నిత్యంగా ఉండిపోయే పరమపావనమయిన భూమి.

సానందమానందవనే వసంత మానందకందం హృతపాపబృందం
వారాణసీనాథమనాథనాథం శ్రీవిశ్వనాథం శరణం ప్రపద్యే.

వారాహి అమ్మవారికి అనేక అవతారాలు అందులో కొన్ని

బృహత్ వారాహి (బృహత్ వారాహి సాధనము ఎక్కువమంది శత్రువులు ఉన్నవారు సాధనచేయాలి.)

స్వప్న వారాహి (స్వప్న వారాహి సాధకులకు అమ్మవారు సాక్షాత్ స్వప్న వారాహిగా రాత్రి స్వప్నంలో అమ్మవారు కనిపించి ప్రశ్న రూపంలోగాని అడిగితే స్వప్నంలో ఆ ప్రశ్నలకు సమాధానం చెపుతుంది.)

కిరాతా వారాహి (కిరాత వారాహి సాధకులకు శత్రువులని సంహరించే శక్తిని ప్రసాదిస్తుంది.)

లఘు వారాహి (లఘువారాహి సాధకులు స్తంభన విద్యకు వాడతారు.)



మరొక వివరణ

వారాహీ దేవత వరహ అవతారం నుండి వచ్చిన విష్ణుమూర్తి శక్తి. ఈ దేవత వరహోముఖం కలిగి ఉండి, ఎద్దును వాహనంగా కలిగి ఉంటుంది. ఈ దేవతను తాంత్రికులు ఉగ్రదేవతగా, శత్రువులను పారద్రోలు అభయ శక్తిగా పూజిస్తారు. ఈ దేవత ప్రతి మానవుడు "అహం"ను తొలగించి, మంచి జ్ఞానమును శక్తిని మరియు వాక్కుసిద్ధిని కలుగజేస్తుంది. ఈ దేవత ఈదేవత ఉగ్రదేవత అయినప్పటికీ అమ్మ కైవల్యరూపిణి, కరుణా స్వరూపిణీ.

ఈ దేవతను తాంత్రికులు ఎక్కువగా రాత్రివేళల్లో మాత్రమే పూజిస్తారు. అందువలనే ఈ దేవతను "రాత్రి దేవత" అని పేరు.

ఈ దేవత లలితా సుందరిదేవియొక్క సైన్య అధ్యక్షురాలు. అందువలనే ఈ దేవతను "దండనాయక" "దండనాథ" ఈ దేవత లలితాసుందరిదేవి యొక్క ఆజ్ఞాచక్ర స్థానంనుండి ఆవిర్భవించిన దేవత. లలితాదేవి ఆజ్ఞాచక్రం నుండి వారాహీదేవత, రాజశ్యామల దేవతలు ఆవిర్భవించారు.

వారాహీ దేవత అష్టమాతృకా లేదా సప్తమాతృకా దేవతలలో ఐదవ దేవతగా చెప్పబడుచున్నది. అందువల్లనే ఈ దేవతను "పంచమి" అని పేరు కలదు. ఈ దేవత చక్రం పంచ ఆవరణముల చక్రముతో నిర్మింప బడినది. ఎందువలన వారాహీ దేవత పంచబ్రహ్మలలో సదాశివుడు భార్యగా చెప్పబడుచున్నది. ఈ పంచ బ్రహ్మలు ఎవరు అనగా బ్రహ్మ (సృష్టికర్త) గోవింద (రక్షణ) రుద్ర (విధ్వంసము) మరియు ఈశ్వర

శంభు నిశుంభ పురాణం, మార్కండేయ పురాణం,దేవిమహాత్మ్యం ప్రకారం మాతృకా దేవతలు పురుష దేవతల శరీరం నుండి ఆవిర్భవించిన విగా చెప్పబడుచున్నది. అదేవిధంగా వారాహిదేవత వరాహముఖంతో విష్ణు మూర్తి శక్తినుండి ఆవిర్భవించిన దేవత. వారాహీదేవత చక్రము, కత్తితో యుద్ధంచేసి, యుద్ధాన్ని ముగించిన తరువాత శత్రువుల రక్తాన్నిత్రాగి నృత్యం చేస్తుంది.

దుర్గాదేవి రక్తబీజనుతో (రాక్షసుడు) యుద్ధంచేసే సమయంలో మాతృకా దేవతలు ఉద్భవించినవి. వాటిని అష్ట లేక సప్తమాతృకలుగా చెప్పబడు చున్నవి. ఈ అష్టమాతృకల సహాయంతో దుర్గాదేవి రక్తబీజునితో యుద్ధం చేసింది. అప్పుడు రక్తబీజుడు తనను ఒక్కరిగానే ఎదుర్కొమనగా దుర్గాదేవి అష్టమాతృకలను తనలో నిగూఢం చేసుకొని రక్తబీజుని సంహరించింది.

మార్కండేయ పురాణం ప్రకారం, మాతృకాదేవతలు, అష్టమాతృకలు అష్టదిక్కులకు రక్షణగా నియమింపబడినవి. ఇందులో వారాహి దేవత ఉత్తర దిక్కును రక్షణగా నిలచింది అని చెప్పబడుతున్నది. ఈ అష్టమాతృకలే అష్టభైరవులకు భవ్యంగా చెప్పబడుతుంది.

దిక్కులు	అష్టభైరవులు	అష్టమాతృకలు
తూర్పు	అసితాంగభైరవుడు	బ్రహ్మశక్తి
ఆగ్నేయం	రురుభైరవుడు	మహేశ్వర
దక్షిణ	చండభైరవుడు	కౌమారీ
నైరృతి	క్రోధభైరవుడు	వైష్ణవి
పశ్చిమ	భీషణభైరవుడు	చాముండి
వాయువ్య	కపాలభైరవుడు	ఇంద్రాణి
ఉత్తర	ఉన్మత్తభైరవుడు	వారాహీ
ఈశాన్యం	సంహారభైరవుడు	మహాలక్ష్మి

దేవి భాగవత పురాణంలో ఈ దేవత మాతృకా దేవతలలో ప్రధాన దేవతగా వుండి తన మిగిలిన మాతృకా శక్తితో కూడి ఏవిధమైన సహాయం కావలసిన తనను కోరమనీ దేవతలకు వరమిచ్చినది. రక్తబీజుని వధలో ఈ దేవత ప్రేతపై కూర్చొని, కోరలతో కలిగి ఉన్న ఈదేవత రాక్షసులతో యుద్ధం చేస్తుంది.

వరాహపురాణం : వరాహపురాణంప్రకారం, శివుని ద్వారా ఆవిర్భవించిన దేవతగా, అంధకాసురుని సంహారంలో శివునికి సహాయం కొరకు నియమింపబడినదిగా (మిగిలిన మాతృకా దేవతలతోకలసి) వారాహీదేవత వరాహముఖం కలిగి మానవశరీరంతో నీలమేఘం రంగులో ఉండును. వారాహీయొక్క పొట్టభాగం, గుండ్రని కుండాకారంలో ఉండును. దీనికి కారణం తనయొక్క పొట్టభాగంలో ఈదేవత భూమిని దాచినట్టు, తన రక్షణను తెలియజేస్తున్నట్లుంది. "భూగర్భ పరమేశ్వరీ జగధాత్రి" అదేవిధంగా వారాహిదేవత భూమిని తన కోరలతో ఎత్తి పట్టుకొని ఉన్నట్లుగా చెప్పబతుతున్నది. లలితా సహస్రనామంలో వెయ్యినామాలలో వారాహిని వినుకర్ణ సంహారిణిగా పిలవబడుతున్నది.

వారాహీదేవత, 2 లేక 4 లేక 6 చేతులు కలిగిన దేవతగా చెప్పబడు తుంది. వివిధ పురాణాల ప్రకారం ఒక్కో పురాణాలలో ఒక్కొక్క విధంగా చెప్పబడుతుంది.

మత్స్యపురాణం ప్రకారం, పూర్వకర్ణాగమ మరియు రూపమండనా వారాహిదేవికి నాలుగుచేతులు కలవు అని చెప్పబడుతుంది. రూపమండన ప్రకారం, గంట, చామర, చక్రం మరియు గధ కలిగి వుంది. కొన్నిచోట్ల మత్స్యపురాణంలో నాలుగో ఆయుధం అయిన గంట గురించి చెప్పకుండా వదలి వేయడం అయినది. పూర్ణకర్ణాగమ ప్రకారం, శురంగ, హలము, ముసలము యిక నాలుగోవ హస్తము అభయముద్రగా చెప్పబడుతున్నది. లేక వరద ముద్రగా చెప్పబడుతున్నవి. ఇక్కడ అమ్మవరం తన వరద అభయ ముద్రలద్వారా శత్రువుల నుండి కాపాడుతూ తన రక్షణను తెలియ జేస్తున్నవి.

దేవిపురాణం ప్రకారం వారాహీ అమ్మవారు ఖడ్గము, వారాహీముఖ మును గురించి, తన యొక్క కేశములు ఎర్రని పుష్పములు కలిగి ఉన్నట్లుగా చెప్పబడుతుంది. తన చేతిలో కపాలము కలిగివుండి, సైన్యసమూహంతో ఈదేవత ఉన్నట్లుగా చెప్పబడుతున్నది. వారాహీ నిగ్రహాష్టకము, స్తోత్రము దేవి యొక్క అభయముద్ర కపాలము నాగలి మరియు మృదువైన స్వభావము గురించి చెప్పబడుతున్నది.

వామనపురాణం ప్రకారం దేవత శేషవాహనంపై కూర్చొని చక్రమును, జాపత్రి పత్రమును పట్టుకొని ఉన్నట్లుగా వర్ణించబడుతున్నది.

అగ్నిపురాణం ప్రకారం గద, శంఖము, ఖడ్గము మరియు అంకుశము కలిగి ఉంటుంది. మంత్రమహోదధి, ఖడ్గము, కరబము, ఉచ్చు, ...

వైష్ణవ చిత్రముల ప్రకారము శంఖము, చక్రము, గద, మరియు కలువ పుష్పము కలిగి ఉండుటవలన విష్ణుమూర్తి యొక్క అంశగా వారు భావిస్తారు కనుక.

అపరాజితా ప్రభ ప్రకారం, జపమాల, కపాలములను తన మెడలో వేసుకొని గంట మరియు నల్లనీళ్ళకుండ పట్టుకొని ఉన్నట్లుగా తెలియ జేయబడుతుంది.

విష్ణధర్మత్తోరపురాణం ప్రకారం ఆరుచేతులు గల దేవతగా చెప్పబడు

తుంది. దండము (శిక్షించుట కొరకు) షేతక (కవచము) ఖడ్గము, పానము, అభయ మరియు వరదముద్ర కలిగి ఉంటుంది. వారాహి విగ్రహంలో నృత్యస్తున్న శివుడు మరియు ఒడిలో ఒక శిశువు ఉన్నట్లుగా చెప్పబడుతుంది.

మత్స్య పురాణం ప్రకారం- ఉంగరముల మెలితిరిగిన కేశములు కలిగి వుండి, చేప (మత్స్యము) మరియు కపాలము,

తాంత్రికుల చిత్రముల ప్రకారం : చేప మరియు మద్యముతో కలిగి ఉన్న పాత్రలో ఉన్నట్లుగా చెప్పబడుతున్నది.

వాహనము : వారాహీ దేవత వాహనము - ఎద్దుగా చెప్పబడుతున్నది. వైష్ణవ, శాక్తేయము ప్రకారం నిలబడిన లేదా కలువ పుష్పంలో కూర్చున్న ట్లుగా చెప్పబడుతుంది. శేషము (ఆదిశేషడు) వరహము,గుర్రము, సింహము, గరుడ వాహనములు కూడా చెప్పబడుతున్నవి.

వారాహి గురించి చెప్పబడినది ఆర్యా ద్విశతీ శ్లోకాలు

శ్లో॥ బిందుత్రికోణవర్తులషడస్రవృత్తద్వయాన్వితే చక్రే ।
సంచారిణీ దశోత్తరశతార్ణ-మనురాజకమలకలహంసీ ॥

కోలవదనా కుశేశయనయనా కోకారిమండితశిఖండా ।
సంతప్తకాంచనాభా సంధ్యారుణ-చేల-సంవృత-నితంబా ॥

హలముసలశంఖచక్రాంకుశపాశాభయవరస్ఫురితహస్తా ।
కూలంకషానుకంపా కుంకుమజంబాలితస్తనాభోగా ॥

వారాహి గురించి దేవీ ఖడ్గమాల స్తోత్రంలో బ్రాహ్మి! మహేశ్వరి! కౌమారి! వైష్ణవి! **వారాహి!** మాహేంద్రి! చాముండే ! మహాలక్ష్మి! సర్వసంక్షోభిణి! అని చెప్పబడిన దేవత.



వారాహి చరిత్ర

– శ్రీ సిద్ధేశ్వరానందభారతీస్వామి దివ్య అనుగ్రహభాషణతో...

ఈమెవరాహస్వామి యొక్క శక్తి. వైరాళి, వార్తాళి అని కూడా పేర్లు కలవు. మానవ శరీరం మీద వరాహ ముఖము కలిగిన రూపము. పొట్టేలు లేదా మహిషము ఈమె వాహనము. యముని శక్తి అయిన యమిగా ఈమెను కొందరు వర్ణించి మహిషారూఢగా చెప్పెదరు.-దండము, నాగలి, అంకుశము, వజ్రము లేక ఖడ్గము, పానపాత్ర, ఘంట, చక్రము, చామరము, విల్లు ఈమె హస్తములందు ధరించును. కరండమకుటముతో వివిధా భరణ ములతో ప్రకాశించుఉ. ఈమె సర్వసిద్ధి ప్రదాయిని.

హిరణ్యాక్ష సంహారం కోసం విష్ణుమూర్తి వరాహావతారం ధరించాడని భాగవతం చెపుతున్నది. వరాహస్వామి యొక్క శక్తి స్త్రీ రూపం వారాహి. వరాహము అంటే సూకరము లేక పంది ముఖము గల దేవత. సముద్ర ములో మునిగిన భూమిని ఉద్ధరించి పైకెత్తి నిలబెట్టిన అవతారం గనుక వరాహ దేవుని స్త్రీరూపమైన వారాహికి అటువంటి శక్తులన్నీ ఉంటవి. భూసంబంధమైన వ్యవహారాలన్నింటికి ఈ దేవతామంత్రాన్ని ఉపయోగి స్తారు. తాంత్రిక గ్రంథాలలో వారాహిని గూర్చి ఒక కథ వుంది. హిరణ్యా క్షుడు ఈ దేవతను గూర్చి తపస్సు చేస్తే ఆమె సాక్షాత్కరించింది. వాడామెను అమరత్వం, అప్రతిహత పరాక్రమం వరాలుగా అడిగాడు. పరాక్రమం,

బలము ఇచ్చి అమరత్వముతప్ప ఇంకేదైనా కోరుకోమన్నది దేవత. వాడు నీవు తప్ప నన్ను ఎవరూ చంపకూడదు అని కోరాడు. ఆమె తథాస్తు అన్నది. మళ్ళీ అమ్మా ! నీవు కూడా నన్ను చంపకూడదు అని వరం అడిగాడు. దానికీ తథాస్తు అన్నదిదేవి. వాడింక తనకు చావు లేదనుకొన్నాడు. తరువాత వాడు చేసిన దుర్మార్గాలకు సంహరించక తప్పని పరిస్థితి వచ్చింది. అప్పుడామె వరాహమూర్తిగా వచ్చి హిరణ్యాక్షుని చంపి వేసింది. ఆమె యొక్క పురుషరూపం చంపింది గనుక ఆమె చంపినట్లు గాదు. కాని అసలు శక్తి ఆమెయే గనుక ఆమె చంపినట్లే.

హిరణ్యాక్షవరాలని లోకంలో ఒకమాట ప్రచారంలో వుంది. విపరీత మైన కోరికలు కోరితే ఈమాట అంటారు. నిజానికి భాగవతంలో అలవి మాలిన కోరికలు వరాలు అడిగినవాడు హిరణ్యకశిపుడు. కానీ పేరు హిరణ్యా క్షునికి వచ్చింది.

బౌద్ధ వాఙ్మయంలో వజ్రవైరోచనీ మంత్రాన్ని వజ్రవారాహి అని కూడా అంటారు. వరాహ ముఖంగల దేవత అని కొందరు,కిరీటం మీద వరాహ లాంఛనం గల సుందర దేవత అని కొందరు భావించారు. మాపీఠస్థాపకుడు మౌనస్వామి ఈ దేవతను పూర్వజన్మలో ఆరాధించి 300 సంవత్సరాలు జీవించాడు. మహాసిద్ధుడు పద్మసంభవుడు (రిన్‌పోఛే) ఈ దేవతను గూర్చి శ్మశాన సాధనలతో తపస్సు చేసి అద్భుత శక్తులు పొందాడు.

మంత్రశాస్త్రంలో భూత భవిష్యత్ వర్తమానాలను కలలో చెప్పే స్వప్న వారాహి వుంది. శత్రునాశనం చేసే ధూమ్రవారాహి, కిరాత వారాహి భయంకర విద్యలు ప్రకాశిస్తున్నవి. ఈ పటలంలోనే వార్తాళి అనే మరొక దేవత కూడా సర్వసిద్ధులు ఇచ్చేశక్తిగా వర్ణించబడింది.

ఈ విధంగా వారాహి ఒక మహత్తర దేవత. అయితే ఈ మంత్రం చేసే సాధకులుతక్కువ అనే చెప్పాలి.



శ్రీ సూక్త విధానేన వారాహీదేవీ పూజావిధానము

పైవిధముగా ఉన్నవిధముగా చేసిన తరువాత దేవీపూజ ప్రారంభముచేయవలెను. మంగళశ్లోకములు,ఆచమనం, ప్రాణాయామం, సంకల్పం, కలశారాధనం, గణపతిపూజ, ప్రాణప్రతిష్ఠ.

ధ్యానమ్

శ్లో॥ ధ్యాయేత్ పద్మాసనస్థాం వికసిత వదనాం పద్మపత్రాయతాక్షీం ।
హేమాభాం పీతవస్త్రాం కరకలితల సద్ధేతు పద్మాం వరాంగీమ్ ॥
సర్వాలంకారయుక్తాం సతతమభయదాం భక్తనమ్రాంభవానీం ।
శ్రీ విద్యాంశాంతమూర్తిం సకల సురనుతాం సర్వసంపత్ప్రదాత్రీమ్ ॥
ఓం శ్రీ మహాదేవ్యై నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి.
(అని నిర్మల మనస్సుతో జగన్మాతను స్మరించవలెను.)

నమస్కారం

శ్లో॥ క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే ।
సుస్థిరోభవమే గేహే సురాసురనమస్కృతే ॥
శ్రీవారాహీదేవ్యైనమః నమస్కారం సమర్పయామి.

ఆవాహనమ్

మం॥ హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజాం ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీంజాతవేదో మమావహ ॥
సాంగాం-సాయుధాం-సవాహనాం-సశక్తిం - సభర్తృ -
పుత్ర పరివార సమేతాం మహాలక్ష్మి, మహాకాళీ, మహా

సరస్వతీ స్వరూప వారాహీదేవతామావాహయామి - స్థాపయామి- పూజయామి (అని దేవీపై పుష్పములు అక్షతలు వేయవలెను.)

ఆసనం

మం. తాంమ్మ ఆవహజాతవేదో లక్ష్మీ మనపగామినీం ।
యస్యాం హిరణ్యం విందేయంగామశ్వం పురుషానహమ్ ॥
శ్లో॥ సూర్యకోటి నిభస్ఫూర్తే స్ఫుర ద్రత్న విభూషితే ।
సింహాసనమిదం దేవీ స్వీకృతాం సురపూజితే ॥
శ్రీవారాహీదేవ్యై నమః రత్నసింహాసనం సమర్పయామి ॥
(అని అక్షతలు పుష్పములు వేయవలెను.)

పాద్యం

మం॥ అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద ప్రబోధినీమ్ ।
శ్రియం దేవీ ముపహ్వాయే శ్రీర్మాదేవీ జుషతామ్ ॥
శ్లో॥ శుద్ధగంగోదక మిదం సర్వవందిత మీప్సితం ।
పాపేధ్మవహ్నిరూపంచ గృహ్యతాం పరమేశ్వరి ॥
శ్రీవారాహీదేవ్యైనమః పాదయోః పాద్యం సమర్పయామి.
(అని దేవీ పాదములపై కొద్ది జలము వేయవలెను.)

అర్ఘ్యం

ఓం కాం సోస్మితాం హిరణ్య ప్రాకారమార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీం ।
పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥
శ్లో॥ శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాదిమిశ్రితం
అర్ఘ్యం దాస్యామి తే దేవి గృహాణ సురపూజితే ।
ఓం ఐం హ్రీం శ్రీం శ్రీ వారాహీదేవ్యై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి॥
(అని అమ్మవారిచేతులపై జలము చల్లవలెను.)

ఆచమనీయమ్

చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియంలోకేదేవజుష్టా ముదారామ్ ।
తాంపద్మినీమీంశరణమహంప్రపద్యేஉ లక్ష్మీర్మే నశ్యతాం త్వాంవృణే ।
శ్లో॥ శరణాగత దీనార్ధపరిత్రాణపరాయణే ।

సర్వస్యార్తి హరే దేవీ నారాయణి నమోస్తుతే ॥
ఓం ఐం హ్రీం శ్రీవారాహీదేవ్యైనమః ముఖే ఆచమనీయం సమర్పయామి
(అని అమ్మవారి ముఖంపై జలము చల్లవలెను.)

పంచామృతస్నానమ్

ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతి స్తవ వృక్షోథ బిల్వః ।
తస్యఫలాని తపసానుదంతు మాయాంతరాయశ్చ బాహ్యా అలక్ష్మీః॥
శ్లో॥ పయోదధిఘృతోపేతం శర్కరామధు సంయుతం ।
పంచామృతస్నానమిదం గృహాణకమలాలయే ॥
(అనిపై మంత్రము చెప్తుతూ పాలు, పెరుగు, నెయ్యి, చక్కెర, తేనె, పండ్లు, విడివిడిగా అమ్మవారి విగ్రహమునకు పంచామృతస్నానం చేయవలెను.) ఇచ్చట అభిషేకము చేయునప్పుడు శ్రీసూక్తమ్, నీలాసూక్తమ్, దుర్గాసూక్తమ్, మేధాసూక్తమ్, భూసూక్తమ్ మొ॥లైన సూక్తములు చెప్పవలెను.)

శుద్ధోదక స్నానమ్

ఓం గంగానది సర్వతీర్థేభ్యః ఆహృతైరమలైర్జలైః ।
స్నానంకురుష్వ శ్రీదేవీ సర్వలోక సుతోషిణీ ॥
శ్రీవారాహీదేవ్యైనమః స్నానాంతరం శుద్ధోదకస్నానం సమర్పయామి।

వస్త్రయుగ్మమ్

మం. ఉపైతుమాందేవసఖః కీర్తిశ్చమణినాసహ ।
ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేస్మిన్ కీర్తిమృద్ధిం దదాతుమే ॥
శ్లో॥ సకార రూపే సర్వేశీ సర్వమంత్రి సనాతనే ।
సౌవర్ణాంచల సంయుక్తం వస్త్రయుగ్మంచధారయ ॥
శ్రీవారాహీదేవ్యైనమః । వస్త్రం సమర్పయామి వస్త్రార్థే అక్షతాన్ సమర్పయామి॥

ఉపవీతమ్

మ॥ క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీర్నాశయామ్యహమ్ ।
అభూతి మసమృద్ధించ సర్వాన్నిర్ణుదమేగృహాత్ ॥
మ॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ ।
ఆయుష్యమగ్రియం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తుతేజః॥
శ్రీం శ్రీవారాహీదేవ్యైనమః । ఉపవీతం సమర్పయామి ।
ఉపవీతార్థే అక్షతాన్ సమర్పయామి ।

గంధమ్

మః గంధద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం ।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥
శ్లో॥ శ్రీగంధం చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరమ్ ।
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీం శ్రీవారాహీదేవ్యై నమః । శ్రీ గంధం సమర్పయామి ॥

కుంకుమ

శ్లో॥ సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే ।
శరణ్యేత్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే ॥
శ్రీవారాహీదేవ్యైనమః । సర్వమంగళ స్వరూపిణి జగన్మాత్రే నమః॥

కుంకుమ సమర్పయామి ॥

హరిద్రామ్

శ్లో॥ హరిద్రాచమయానీతం దేవి కళ్యాణ దాయివి
సౌభాగ్య వర్ధనీం నిత్యం గృహాణ హరివల్లభే ।
శ్రీవారాహీదేవ్యై నమః దివ్య హరిద్రాం సమర్పయామి ।
(అని దేవి పాదములపై పసుపు రాయవలెను.)

ఆభరణాని

మ॥ మనసఃకామ మాకూతిం వాచస్సత్య మశీమహి ।
పశూనాగ్ం రూపమన్నస్యమయి శ్రీశ్రయతాం యశః॥
శ్రీవారాహీదేవ్యై నమః । సర్వాభరణాని సమర్పయామి॥
(ఆభరణార్థే అక్షతాన్ సమర్పయామి)

పుష్పమాల

మ॥ కర్దమేన ప్రజాభూతా మయిసంభవ కర్దమ
శ్రియంవాసయమేకులే మాతరం పద్మమాలినీమ్ ॥
శ్లో॥ మల్లికాజాజి కుసుమైః చంపకైర్వకులైస్తథా ।
శతపత్రైశ్చ కల్హారై సర్వపుష్పాన్ ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీం సర్వదేవతా స్వరూపిణీ వారాహీదేవ్యైనమః॥
పుష్పమాలాం సమర్పయామి ॥

పరిమళద్రవ్యమ్

శ్లో॥ సుగంధ శీతలం శుభ్రం నానాగంధ సమన్వితం ।
ప్రీత్యర్థం తవదేవేశిత్వా మద్య ప్రతిగృహ్యతామ్ ।
శ్రీవారాహీదేవ్యై నమః దివ్యసుగంధయుక్త పరిమళం సమర్పయామి
(అని అమ్మవారిపైన పన్నీరుగాని అత్తరుగాని చల్లవలెను.)

అథాంగపూజా

చంచలాయై నమః - పాదౌ పూజయామి ।
చపలాయై నమః - గుల్ఫౌ పూజయామి ।
కాంత్యై నమః - జంఘే పూజయామి ।
కమలవాసిన్యై నమః - ఊరూ పూజయామి ।
లలితాయై నమః - నాభిం పూజయామి ।
క్షమాయై నమః - ఉదరం పూజయామి ।
గౌర్యై నమః - హృదయం పూజయామి ।
కంబు కంఠ్యై నమః - కంఠం పూజయామి ।
సువాసిన్యై నమః - ముఖం పూజయామి ।
స్వర్ణకుండలాయై నమః - కర్ణద్వయం పూజయామి ।
కుమార్యై నమః - శిరః పూజయామి ।
యోగనిద్రాయై నమః - పాదుకే పూజయామి ।
(ఈ అంగపూజా అయిన తరువాత, దేవికి సంబంధించిన ఉదా: వారాహీ అష్టోత్తరశతనామావళులతోగాని లేక సహస్రనామావళులతోగాని మీ వీలును బట్టి పూజ జరుపుకొనవచ్చును.)



వారాహీ అష్టోత్తరశతనామావళిః

ఓం వారాహ్యై నమః
ఓం వామన్యై నమః
ఓం వామాయై నమః
ఓం బగళాయై నమః
ఓం వాసవ్యై నమః
ఓం వసవే నమః
ఓం వైదేహ్యై నమః
ఓం వీరసువే నమః
ఓం బాలాయై నమః
ఓం వరదాయై నమః 10
ఓం విష్ణువల్లభాయై నమః
ఓం వన్దితాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వశ్యాయై నమః
ఓం వ్యత్యాసాయై నమః
ఓం వఞ్చిన్యై నమః
ఓం బలాయై నమః
ఓం వసున్ధరాయై నమః
ఓం వీతిహోత్రాయై నమః
ఓం వీతరాగాయై నమః 20
ఓం విహాయస్యై నమః
ఓం గర్వాయై నమః
ఓం ఘనప్రియాయై నమః
ఓం కామ్యాయై నమః
ఓం కమలాయై నమః
ఓం కాఞ్చన్యై నమః
ఓం రమాయై నమః
ఓం ధూమ్రాయై నమః
ఓం కపాలిన్యై నమః
ఓం వామాయై నమః 30
ఓం కురుకుల్లాయై నమః
ఓం కలావత్యై నమః
ఓం యామ్యాయై నమః
ఓం ఆగ్నేయై నమః
ఓం ధరాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం ధర్మిణ్యై నమః
ఓం ధ్యాయిన్యై నమః
ఓం ధ్రువాయై నమః
ఓం ధృత్యై నమః 40
ఓం లక్ష్మ్యై నమః
ఓం జయాయై నమః
ఓం తుష్ట్యై నమః
ఓం శక్త్యై నమః
ఓం మేధాయై నమః
ఓం తపస్విన్యై నమః
ఓం వేదాయై నమః
ఓం జయాయై నమః
ఓం కృత్యై నమః
ఓం కాన్త్యై నమః 50
ఓం స్వాహాయై నమః
ఓం శాన్త్యై నమః

ఓం దమాయై నమః
ఓం రక్తాయై నమః
ఓం లజ్జాయై నమః
ఓం మత్యై నమః
ఓం స్మృత్యై నమః
ఓం నిద్రాయై నమః
ఓం తన్ద్రాయై నమః
ఓం గౌర్యై నమః 60
ఓం శివాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం చణ్డ్యై నమః
ఓం దుర్గాయై నమః
ఓం అభయాయై నమః
ఓం భీమాయై నమః
ఓం భాషాయై నమః
ఓం భామాయై నమః
ఓం భయానకాయై నమః
ఓం భూధరాయై నమః 70
ఓం భయాపహాయై నమః
ఓం భీరవే నమః
ఓం భైరవ్యై నమః
ఓం భయఙ్కరాయ నమః
ఓం పట్యై నమః
ఓం ఘుర్ఘురాయై నమః
ఓం ఘోషణాయై నమః
ఓం ఘోరాయై నమః
ఓం ఘోషిణ్యై నమః
ఓం ఘోషసంయుతాయై నమః 80
ఓం ఘనాయై నమః
ఓం అఘనాయై నమః
ఓం ఘర్ఘరాయై నమః
ఓం ఘోణయుక్తాయై నమః
ఓం అఘనాశిన్యై నమః
ఓం పూర్వాయై నమః
ఓం ఆగ్నేయ్యై నమః
ఓం యామ్యాయై నమః
ఓం వాయవ్యై నమః
ఓం ఔత్తరాయై నమః 90
ఓం వారుణ్యై నమః
ఓం ఐశాన్యై నమః
ఓం ఊర్ధ్వాయై నమః
ఓం అధస్థితాయై నమః
ఓం పృష్ఠాయై నమః
ఓం దక్షాయై నమః
ఓం అగ్రగాయై నమః
ఓం వామగాయై నమః
ఓం హృద్గాయై నమః
ఓం నాభిగాయై నమః 100
ఓం బృహదన్ధకారాయై నమః
ఓం అర్కగాయై నమః
ఓం స్వర్గగాయై నమః
ఓం పాతాళగాయై నమః
ఓం భూమిగాయై నమః
ఓం ఐం నమః
ఓం శ్రియై నమః
ఓం వారాహీదేవ్యై నమః

ధూపమ్

మ॥ ఆపస్స్రు జంతుస్నిగ్ధాని చిక్లీత వసమేగృహే ।
నిచ దేవీం మాతరం శ్రియం వాసయమేకులే ॥

శ్లో॥ ఓం వనసత్యుర్భవైర్దివ్యైః నానా గంధ సమన్వితైః ।
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీవారాహీదేవ్యై నమః । ధూపమాఘ్రాపయామి ।

(అని అగరవత్తులుగాని లేక సాంబ్రాణికాని వెలిగించిఅమ్మవారికి చూపాలి)

దీపమ్

మ॥ ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలినీం ।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదోమహోవహ ॥

శ్లో॥ జగచ్చక్షు స్వరూపంచ ప్రాణ రక్షణ కారణం
ప్రదీపం శుద్ధరూపంచ గృహ్యతాం పరమేశ్వరీ ॥
శ్రీసర్వ మంగళ స్వరూపిణీ శ్రీవారాహీదేవ్యై నమః దీపందర్శయామి॥

నైవేద్యమ్

మ॥ ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం పింగళాం పద్మ మాలినీం ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీంజాత వేదో మమావహ ॥
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్ ॥
సత్యంత్వర్తేన పరిషించామి । అమృతమస్తు అమృతోపస్తరణమసి ।
(అని చెప్పి జలమును నైవేద్యంపై ప్రోక్షించవలెను.)

ఓం ప్రాణాయా స్వాహా ఓం ఆపానాయస్వాహా ఓం వ్యానాయ స్వాహా ఓం ఉదానాయ స్వాహా ఓం సమానాయ స్వాహా ఓం బ్రహ్మణ్యే స్వాహా మధ్యేమధ్యే పానీయం సమర్ప యామి ఉత్తరాపోశనం సమర్పయామి। హస్తౌప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి శుద్ధాచ మనీయం సమర్పయామి.
(అని చెప్పినప్పుడు నీళ్లు వదలవలెను.)
శ్రీవారాహీదేవ్యై నమః । మహానైవేద్యం నివేదయామి ।

తాంబూలమ్

మం॥ తాంమ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీం ।
యస్యాంహిరణ్యం ప్రభూతంగావోఽదాస్యోశ్వాన్ విందేయం పురుషానహమ్॥

శ్లో॥ తాంబూలంచ వరం రమ్యం కర్పూరాది సువాసితం ।
జిహ్వాజాడ్య చ్ఛేదకరం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీవారాహీదేవ్యై నమః । దక్షిణ సహిత తాంబూలం సమర్పయామి॥
తాంబూలానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ।

నీరాజనమ్

(ఈ క్రింది మంత్రములు చెప్పుచూ కర్పూర హారతి ఇవ్వవలెను.)

మ॥ సామ్రాజ్యం భోజ్యం స్వారాజ్యం వైరాజ్యం పారమేష్ఠికం
రాజ్యం మహారాజ్యమాధి పత్యం ।
మ॥ నతత్ర సూర్యో భాతిన చంద్ర తారకం
నేమా విద్యుతో భాంతికుతోయమగ్నిః॥
తమేవ భాంత మనుభాతి సర్వం ।
తస్య భాసా సర్వమిదం విభాతి ॥
శ్లో॥ ఓం మంగళం శ్రీ మహాలక్ష్మై శారదాయై సుమంగళం ।
మహిషాసురమర్ధిన్యై మహాగౌర్యై చ మంగళం ॥
శ్లో॥ సర్వ మంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే ।
శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోస్తుతే ॥
శ్రీవారాహీదేవ్యై నమః మంగళ కర్పూర నీరాజ సందర్శయామి
నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి॥

మంత్రపుష్పమ్

(మంత్రపుష్పమునంతముచెప్పి ఈ క్రింది శ్రీ దుర్గా సూక్తమును కూడ చెప్పవలెను.)

జాతవేదసే సునవామ సోమ మరాతీయతో నిదహాతి వేదః ।
సనః పర్షదతి దుర్గాణి విశ్వానావేవసిన్ధుం దురితాஉత్యగ్నిః॥
తామగ్నివర్ణాం తపసాజ్వలన్తీం వైరోచనీం కర్మఫలేషుజుష్టామ్ ।
దుర్గాం దేవీగ్ం శరణమహం ప్రపద్యేసుతరసితరసేనమః॥
అగ్నేత్వం పారయానవ్యో అస్మాన్త్స్వస్తి భిరతి దుర్గాణి విశ్వా ।
పూశ్చపృథ్వీ బహులాన ఉర్వీ భవాతోకాయ తనయాయ శంయోః॥
విశ్వానినా దుర్గహాజాతవేద స్సిన్ధుంననావాదురితాஉతిపర్షి ।
అగ్నే అత్రి వన్మనసాగృణానోஉస్మాకం బోధ్య వితాతనూనామ్ ॥

పృతనాజితగ్ం సహమానముగ్ర మగ్నిగ్ం హువేమ పరమాథ్సధస్తాత్ ।
సనఃపర్షదతి దుర్గాణి విశ్వాక్షామద్దేవో అతిదురితాఽ_త్యగ్నిః॥
ప్రత్నోషిక మీడ్యోఅధ్వరేషు సనాచ్చహో తానవ్యశ్చ సత్సి ।
స్వాంచాగ్నే తనువంపిప్రయస్వాస్మభ్యంచ సౌభగమాయజస్వ ॥
గోభిర్జుష్ట మయుజో నిషిక్తంతవేన్ద్ర విష్ణోరనుసంచరేమ ।
నాకస్య పృష్ఠమభిసంవసానో వైష్ణవీం లోక ఇహమాద యన్తామ్ ॥
ఓంకాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి తన్నోదుర్గిః ప్రచోదయాత్॥
ఓం మహాదేవ్యైచ విద్మహే విష్ణుపత్న్యై చ ధీమహి తన్నో లక్ష్మీ ప్రచోదయాత్॥
ఓం వీణాపాణ్యైచవిద్మహే బ్రహ్మపత్న్యైచ ధీమహి తన్నో వాణీ ప్రచోదయాత్॥
శ్రీదేవ్యై నమః వేదోక్తసువర్ణమంత్రపుష్పం సమర్పయామి ॥

(అని పుష్పములు అక్షతలు అమ్మవారిపై వేసి నమస్కరించవలెను.)

ప్రదక్షిణము

(ఈ దిగువ మంత్రము జపించుచూ మూడుసార్లు ప్రదక్షిణము చేయవలెను.)

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానాతాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే ॥

శ్లో॥ శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణే ।
సర్వస్యార్తి హరే దేవి నారాయణి నమోస్తుతే ॥

శ్లో॥ అన్యథా శరణంనాస్తి త్వ మేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరీ ॥
శ్రీవారాహీదేవ్యై నమః ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి॥

సాష్టాంగ నమస్కారం

ఉరసాశిరసా దృష్ట్యా మనసా వచసాతథా ।
పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగవుచ్యతే ॥
ఓం శ్రీ దేవ్యై నమః నమస్కారాన్ సమర్పయామి
ఓం శ్రీ దేవ్యై నమః ఛత్రం ఆచ్ఛాదయామి, చామరం వీజయామి
నృత్యందర్శయామి, గీతం శ్రావయామి
ఆందోళికామారోహయామి - అశ్వానారోహయామి ।

గజానారోహయామి, సమస్త రాజోపచార శక్త్యుపచార,
భక్త్యుపచార మంత్రోపచార సర్వోపచార పూజాం సమర్పయామి.

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జగదంబికే ।
యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుమే ॥

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజాయా చ భగవతీ
జగన్మాతా దేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు.

(ఈపైవాక్యముచెప్పి అక్షతలు, పుష్పములు, నీరు కలిపి పళ్ళెములో విడువవలెను.)

(పూజాక్షతలు శిరస్సుపై ఉంచుకొనవలెను. తీర్థప్రసాదములు తీసుకొని అందరికిపంచవలెను.)

సర్వేషాం స్వస్తిర్భవతు, సర్వేషాం శాన్తిర్భవతు
సర్వేషా పూర్ణంభవతు, లోకాస్సమస్తా స్సుఖినో భవన్తు
ఓం శ్శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

ఉద్వాసనము

ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః।
తాని ధర్మాణి ప్రధమాన్యాసన్ ।
తేహనాకం మహిమానస్సచంతే
యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః॥

శ్రీవారాహీ దేవ్యై నమః యథాస్థానం ప్రవేశయామి పునరాగమనాయచ
(అని ఈ మంత్రము చెప్పుచు విగ్రహములను కదపవలెను.)

శ్రీవారాహీ పూజా సమాప్తః



బృహద్వారాహీ

ధ్యాన శ్లోకం

రక్తాంబుజే ప్రేతవరాసనస్థా మర్ధోరు కామార్భటికాసనస్థాం
దంష్ట్రోల్లసత్పో త్రిముఖారవిందాం కోటీర సంఛిన్నహిమాంశురేఖాం
హాలం కపాలం దధతీం కరాభ్యాం వామేతరాభ్యాం ముసలేష్టదాచ ।
రక్తాంబరాం రక్తపటోత్తరీయాం ప్రవాళ కర్ణాభరణాం త్రినేత్రాం
శ్యామాం సమస్తాభరణ ప్రగాఢ్యాం వారాహి సంజ్ఞాప్రణతోఽస్మి నిత్యమ్ ॥

మంత్రం (110 అక్షరములు గలది)

ఐం గ్లౌం ఐం ఓం నమో భగవతి వార్తాళి 2 వారాహి 2 వరాహముఖి 2 ఐం గ్లౌం ఐం అంధే అంధిని నమః । రుంధే రుంధిని నమః । జంభే జంభిని నమః । మోహే మోహిని నమః । స్తంభే స్తంభిని నమః । ఐం గ్లౌం ఐం సర్వదుష్ట ప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్చిత్త చక్షుర్ముఖగతి జిహ్వా స్తంభనం కురు 2 శీఘ్రం వశ్యం కురు 2 ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః ఠః హుం ఫట్ స్వాహా॥

మంత్రోపదేశ విధానము

ప్రస్తుతము లోకములో ప్రచారములోనున్న మంత్రోపదేశ విధానమేమనగా - మొట్టమొదట గురువు శిష్యునికి బాలామంత్రము నుపదేశించును. శిష్యుడు కనీసము 4 లక్షలు మంత్ర జపము చేసిన పిమ్మట, అనగా రెండవ దశలో గురువు అతనికి పంచదశాక్షరీ మంత్రము నుపదేశించును. ఆ పంచదశాక్షరీ మంత్రమును 15 లక్షల జపము పూర్తియైన పిమ్మట, మూడవ దశలో గురువు శిష్యునకు షోడశీ మంత్రము నుపదేశించును. అప్పుడు శిష్యుడు పూర్ణదీక్షాపరుడగును.

మంత్ర సంపుటీకరణము

'సంపుటీకరణము' అంటే ఒక మంత్రమును ఇంకొక మంత్రముతో కలిపి ఉచ్చరించుట లేదా ఇతరమైన కొన్ని బీజాక్షరములను కలిపి ఉచ్చరించుట.

స్త్రీ దేవతా మూర్తులలో వారాహీమాత ప్రత్యేక మైనది. పెద్ద శరీరము, వరాహ ముఖంతో భీకరంగా కనిపించే చల్లని తల్లి. సామాన్యులు ఆమె దర్శనాన్ని తట్టుకోలేరు. కనుకనే కాశీలోని దేవి ఆలయంపైగల రెండు రంధ్రాల ద్వారా వారాహిని దర్శిస్తారు. అచ్చట అర్చకులు గూడ భయ భక్తులతో దేవిని సేవిస్తారు.

ఈమెను శ్రీ సూక్త విధానంగా పూజించిన వారలను ఈ తల్లి కష్ట నష్టముల నుండి శత్రుబాధల నుండి తప్పక రక్షిస్తుంది.

స్వస్తి



శ్రీ వారహీ కవచమ్

అస్యశ్రీ వారాహీకవచస్య త్రిలోచన ఋషిః అనుష్టుప్ ఛందః శ్రీవారాహీ దేవతా ఓం బీజం గ్లౌం శక్తిః స్వాహేతి కీలకం మమ సర్వశత్రునాశార్థే జపే వినియోగః

ధ్యానమ్

ధ్యాత్వేంద్రనీలవర్ణాభాం చంద్రసూర్యాగ్నిలోచనాం
విధివిష్ణుహరేంద్రాదిమాతృభైరవసేవితామ్. 1

జ్వలన్మణిగణప్రోక్త మకుటామావిలంబితాం
అస్త్రశస్త్రాణి సర్వాణి తత్తత్కార్యోచితాని చ 2

ఏతైస్సమస్తైర్వివిధం బిభ్రతీం ముసలం హలం
పాత్వా హింస్రాన్ హి కవచం భుక్తిముక్తిఫలప్రదమ్. 3

పఠేత్త్రి సంధ్యం రక్షార్థం ఘోరశత్రునివృత్తిదం
వార్తాలీ మే శిరఃపాతు ఘోరాహీ ఫాలముత్తమమ్. 4

నేత్రే వరాహవదనా పాతు కర్ణౌ తథాంజనీ
ఘ్రాణం మే రుంధినీ పాతు ముఖం మే పాతు జంభినీ. 5

పాతు మే మోహినీ జిహ్వాం స్తంభినీ కంఠమాదరాత్
స్కంధౌ మే పంచమీ పాతు భుజౌ మహిషవాహనా. 6

సింహారూఢా కరౌ పాతు కుచౌ కృష్ణమృగాంచితా
నాభిం చ శంఖినీ పాతు పృష్ఠదేశే తు చక్రిణీ. 7

ఖడ్గం పాతు చ కట్యాం మే మేఢ్రం పాతు చ ఖేదినీ
గుదం మే క్రోధినీ పాతు జఘనం స్తంభినీ తథా. 8

చండోచ్చండ శ్చోరుయుగం జానునీ శత్రుమర్దినీ
జంఘాద్వయం భద్రకాళీ మహాకాళీ చ గుల్ఫయోః 9

పాదాద్యంగులిపర్యంతం పాతు చోన్మత్తభైరవీ
సర్వాంగం మే సదా పాతు కాలసంకర్షణీ తథా. 10

యుక్తాయుక్తా స్థితం నిత్యం సర్వపాపాత్ప్రముచ్యతే
సర్వే సమర్థ్య సంయుక్తం భక్తరక్షణతత్పరమ్. 11

సమస్తదేవతా సర్వం సవ్యం విష్ణోః పురార్దనే
సర్వశత్రువినాశాయ శూలిన్యా నిర్మితం పురా. 12

సర్వభక్తజనాశ్రిత్య సర్వవిద్వేష సంహతిః
వారాహీకవచం నిత్యం త్రిసంధ్యం యః పఠేన్నరః 13

తథావిధం భూతగణా న స్పృశంతి కదాచన
ఆపదశ్శత్రుచోరాది గ్రహదోషాశ్చ సంభవాః 14


మాతా పుత్రం యథా వత్సం ధేనుః పక్ష్మేవ లోచనం
తథాంగమేవ వారాహీ రక్షా రక్షతి సర్వదా. 15

ఇతి శ్రీ వారాహీ కవచస్తోత్రమ్



పూర్వ దిగ్బంధః

అవతారిక : ఇవి ఏకాదశ దిగ్బంధనాలు 11 అధ్యాయాలుగా ఉన్నాయి. ఇందులో రక్తచాముండి, సర్వమంగళ, వటుక, వారాహి, బగళా, దిక్పాలకులు 1,98,000 పిశాచాలకు అధిష్ఠాతలైన 11మంది రాక్షసులు 1 నకులి (నోటిలో నివసించే సరస్వతి), 3 ప్రత్యంగిరలు ఆవృతమౌతాయి. ఇందులో మంత్రాలు ఉన్నాయి.



శ్రీ దండనాథా వారాహీదేవి

ఓం నమశ్చండికాయై నమః ॥

ఓం జృంభిని స్తంభిని మోహిని పూర్వద్వారం బంధాబంధి ॥

ఓం హేతుకవటుక పూర్వదిశం బంధ-బంధ సర్వతో మాం రక్ష-రక్ష ॥

ఓం హ్రీం వం వటుకాయ ఆపదుద్ధారణాయ కురుకురు వటుకాయ వం హ్రీం ఓం స్వాహా ॥

ఐం గ్లౌం ఓం నమో భగవతి వార్తాళి-వార్తాళి, వారాహి-వారాహి, వరాహముఖి-వరాహముఖి । ఐం గ్లౌం ఐం అంధే అంధిని నమః రుంధే రుంధిని నమః, జృంభే జృంభిణి నమః, మోహే మోహిని నమః, స్తంభే స్తంభినినమః । ఐం గ్లౌం ఐం సర్వదుష్టప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్చిత్త చక్షుర్ముఖగతి జిహ్వాస్తంభనం కురు-కురు। శీఘ్రం వశ్యం కురు-కురు । ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః ఠః హుంఫట్ స్వాహా ॥

ఓం సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే ।

శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమో-స్తుతే ॥
ఓం శ్రీం హ్రీం క్లీం శ్రియం కురు కురు హుం ఫట్ స్వాహా ॥
ఓం ఐం హ్రీం శ్రీం సకల నరముఖ భ్రమరీ ॥
ఓం ఆం హ్రీం క్రోం పరమకల్యాణి మహాయోగిని రక్తచాముండి తురుతురు క్రోం హ్రీం ఆం ఓం ॥
య ఇమే భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస నవగ్రహ భేతాళ శాకినీ ఢాకినీ కూష్మాండ వాసవాశ్చ త్వర రాజపురుషాః కలహ పురుషాః కుసుమాంబువాసినః తేషాం దిశం బంధయామి ॥
ఓం హ్లీం బగళాముఖి సర్వదుష్టానాం వాచం ముఖం పదం స్తంభయ జిహ్వాం కీలయ బుద్ధిం వినాశయ హ్లీం ఓం స్వాహా॥
ఓం హ్లీం హస్తౌ బధ్నామి ॥
ప్రాచ్యాం దిశీంద్రో దేవతా । ఐరావతారూఢో హేమవర్ణో వజ్రహస్తః ఇంద్రో బధ్నాతు ఇంద్రమండలం ॥
ఇంద్ర! నపరివారాధి దేవతా ప్రత్యధిదేవతా నహితం ఇంద్రమండలం ప్రత్యక్షం బంధ-బంధ సపరివారకం సర్వతో మాం రక్ష-రక్ష ॥
ఇంద్రం వో విశ్వతస్పరి హవామహే జనేభ్యః అస్మాకమస్తు కేవలః॥
ఓం శమగ్నిరగ్నిభిస్కరచ్ఛన్న స్తపతు సూర్యః ।
శంవాతో వాత్వరపా అపస్రిధః ॥
ఓం హ్రీం యో మే కరోతి ప్రద్వారే యో-గారే యో నివేశనే ।
యోమే కేశనఖే కుర్యా దంజనే దంతధావనే హ్రీం ఓం ॥
ఓం యో మే స్వక్షేత్ర-కళత్ర-పశుపుత్ర-మిత్ర-గృహ-ధన-దేహాభిమానినః ప్రాణాన్ బాధితుం పూర్వదిగ్భాగాదాగతః పాప్మా పాపకేనేహకర్మణా ఇంద్రస్తం దేవోరాజా భంజయతు అంజయతు మోహయతు నాశయతు మారయతు అతస్తస్మై కలిం ప్రయచ్ఛతు। కృతం మమ శివం మమ శాంతిః స్వస్త్యయనంచాస్తు।
ఓం భద్రం నో అపి వాతయ మనః - ఓం శాంతిః శాంతిః శాంతిః॥
ప్రాచ్యాం దిశి త్రిశూలకో నామ రాక్షసః । తస్యాష్టాదశ కోటి భూతప్రేత పిశాచ బ్రహ్మరాక్షస శాకినీ ఢాకినీ కాకినీ హాకినీ యాకినీ

రాకినీ భేతాళ కామినీ గ్రహాన్ బంధయామి । సపరివారకం సర్వతో మాం రక్ష-రక్ష ॥

అచలంచల మాక్రమ్యాక్రమ్య మహావజ్రకవచాస్త్రైః రాజ-చోర-సర్ప-సింహ-వ్యాఘ్రాగ్న్యాది సర్వోపద్రవా న్నాశయ నాశయ ।

ఓం హ్రాం హ్రీం హ్రూం శ్రీం క్లీం బ్లూం ఫ్రోం ఆం హ్రీం క్రోం శ్రీం హుం ఫట్ స్వాహా ॥

ఓష్ఠాపిధానా నకులీ - దంతైః పరివృతా పవిః ।
సర్వస్యైవాచ ఈశానా - చారు మామిహవాదయేత్ ॥

ఓం మరుతా మోజసే స్వాహా ॥

ఓం ఇంద్రో విశ్వస్య రాజతి ॥ శం నో అస్తు ద్విపదే శం చతుష్పదే। ఓం శాంతిః ॥

ఓం హ్రీం యేనోరయిం దుశ్చరితాసో అగ్నే । జహ్రూర్మర్తాసో అనృతం వదంతః । తేషాం వపూం ష్యర్చిషా జాతవేదః । శుష్కం ను వృక్షమభిసందహస్వ హ్రీం ఓం ॥

ఓం శ్లీం పశు హుం ఫట్స్వాహా ॥

ఓం ఆం హ్రీం క్రోం కృష్ణవాససే శతసహస్రసింహ వదనే మహాభైరవి జ్వల జ్వల జ్వాలా జిహ్వా కరాళ వదనే ప్రత్యంగిరే హ్రీం క్షౌం ఓం నమో నారాయణాయ ఓం ఘృణి స్సూర్య ఆదిత్యోం సహస్రార హుం ఫట్స్వాహా ॥

ఓం సం సమిద్యువసే వృషన్నగ్నే విశ్వాన్యర్య ఆ ఇడస్పదే సమిధ్యసే సనో వసూన్యా భర ॥

వర్షంతు తే విభావరి దివో అభ్రస్య విద్యుతః ।
రోహన్తు సర్వబీజా న్యవ బ్రహ్మ ద్విషో జహి ॥
ఓం నమో భగవతే రుద్రాయ నమః ॥

మూలము :- స్వప్న వారాహీ :-

స్వప్న వారాహీ జనవశీకరణో మంత్రః :-

శ్లో॥ ఉచ్యతే స్వప్న వారాహీ జనతా వశకారిణీ ।
వేదాదిబీజం మాయాచ హృద్దీర్ఘై ర్జలపావకః ॥

శ్లో॥ ఖం సదృక్ సద్యయుగ్మే ధారే స్వప్నం సర్గిణౌ తౌ ।
కృశానువల్లభాంతో యం మంత్రః పంచదశాక్షరః॥

శ్లో॥ ఈశ్వరో జగతీ స్వప్న వారాహీ ముని పూర్వకాః।
తారో బీజంచ హృల్లేఖాశక్తిష్ఠాకీలకం మతమ్ ॥

వర్ణన్యాస క్రమః :-

శ్లో॥ ద్విపంచనేత్ర హస్తాక్షియుగ్మార్ణైరంగకం మనోః।
పాదలింగకటీ కంఠ గండాక్షి శ్రుతి నాసికే ॥

శ్లో॥ విన్యస్య మంత్ర జాన్వర్ణాంశ్చింతయే త్పర దేవతాం ।

స్వప్న వారాహీ ధ్యానమ్ :

"మేఘశ్యామరుచిం మనోహరకుచాం నేత్రత్రయోద్భాసితాం,
కోలాస్యాం శశిశేఖరామచలయా దంష్ట్రాతలే శోభినీమ్ ।
బిభ్రాణాం స్వకరాంబుజై రలసితాం చర్మాపిపాశం సృణిం,
వారాహీనుచింతయే ద్ధయవరారూఢాం శుభాలంకృతిమ్ ॥

యంత్రోద్ధార - పీఠ దేవతాది కథనం :-

శ్లో॥ లక్షం జపేద్దశాంశేన నీలపద్మైస్త్రిలై శ్శుభై ః।
జుహుయాత్పూర్వసంప్రోక్తే పీఠే సంపూజయేదిమామ్ ॥

శ్లో॥ త్రికోణేతాం సమారాధ్య షట్కోణే ష్వంగ దేవతాః।
షోడశారే యజేచ్ఛక్తీ ర్వక్ష్యమాణాస్తు షోడశ॥

శ్లో॥ ఉచ్చాటనీ తదీశీ చ శోషణీ శోషణీశ్వరీ ।
మారణీ మారణీశీచ భీషణీ భీషణీశ్వరీ ॥

శ్లో॥ త్రాసనీ త్రాసనీశీచ కంపనీ కంపనీశ్వరీ ।
ఆజ్ఞావివర్తినీ పశ్చాదాజ్ఞా వివర్తి నీశ్వరీ ॥

శ్లో॥ వస్తుజాతేశ్వరీ చాథ సర్వసంపాదనీశ్వరీ ।
ఏతాః పూజ్యాశ్చతుర్థ్యం తాః ప్రణవాద్యా నమోన్వితాః॥

శ్లో॥ యజే దష్టదళపద్మే మాతృభైరవ సంయుతాః।
లోకపాలాన్దశదళే ద్వితీయే హేతి సంయుతాన్ ॥

శ్లో॥ ఏవం సిద్ధం మనుంమంత్రీ కామ్యకర్మణియోజయేత్ ।
తర్పయేన్నారికేళోత్థైర్జలైస్త్రీ ర్థోధ్భవైరపి ॥

స్వప్న వారాహీ వశీకరణ యంత్రాది ప్రయోగ కథనం :-

శ్లో॥ మానయే త్తరునీవర్గాన్సర్వ కామార్థ సిద్ధయే ।
కృష్ణపక్షేష్టమీ ఘస్రే భూతాహేవాకృతవ్రతః॥

శ్లో॥ చతుష్పదాన్నదీకూల ద్వయాత్కోలాలవేశ్మని ।
మృదమానీయ ధత్తూరరస సంయుక్తయా తయా ॥

శ్లో॥ రచయే త్పుత్తళీం రమ్యాం సాధ్యాసుస్థాపనాన్వితాం ।
తతః ప్రేతాంబరే యంత్రం నృకాకాజాసృజా లిఖేత్ ॥

శ్లో॥ చితాంగారయుజా యోనిం షట్కోణం భూపురాన్వితం।
తదంతర్మంత్ర మాలిఖ్య వేష్టయే న్మనునా సహ ॥

వేష్టన మంత్రః :-

శ్లో॥ సాధ్యముచ్చాటయ యుగం శోషయ ద్వితీయం తతః।
మారయ ద్వితయంచాథ భీషయ ద్వితీయం తతః॥

శ్లో॥ నాశయ ద్వితయం పశ్చాచ్ఛిరః కంపయ యుగ్మకం ।
మమాజ్ఞావర్తినం పశ్చాత్కురు సర్వాభిమార్జకాః॥

శ్లో॥ తవస్తుజాతం శబ్దాంతే సంపాదయ యుగం తతః।
సర్వం కురుయుగం స్వాహా ముని సప్తాక్షరోమనుః॥

శ్లో॥ అనేన వేష్టితం యంత్రం కృతదేవీ ప్రతిష్ఠితం ।
పుత్తల్యాహృదివిన్యస్య యజేత్తాముక్త మార్గతః॥

శ్లో॥ తదగ్రేప్రజపేన్మంత్రం రాత్రావేకాంతమాశ్రితః।
సహస్రం సాష్టకం భూయః పూజయేత్తాం సమాహితః॥

శ్లో॥ ఏవంకృతే నరానార్యో రాజానోరాజవల్లభాః

సింహాగజామృగాః క్రూరాభవేయుర్వశగా ధ్రువమ్ ॥

శ్లో॥ చిత్తే ధ్యాత్వా నిజంకార్యం శయీత విజనేవ్రతీ ।

యథాభావి తథా దేవీ స్వప్నే వదతి మంత్రిణః॥

స్వప్న వారాహీ ధారణ సిద్ధిప్రదయంత్రోద్ధార కథనం :-

శ్లో॥ అథైతస్య మహాయంత్రం ప్రవక్ష్యే సిద్ధిదం నృణాం ।

కృత్వాత్రికోణం షట్కోణం షోడశారం వసుచ్ఛదమ్॥

శ్లో॥ దశారద్వితయం పంచదశాస్రం భూపురద్వయం ।

త్రికోణే కామబీజస్థం వాగ్భవం విలిఖేత్పునః॥

శ్లో॥ షట్సుకోణేషు వాగ్బీజం పాశం మాయాం సృణింశ్రియం ।

దీర్ఘం చ కవచం పశ్చాద్విలిఖేత్ షోడశచ్ఛదే ॥

దిక్పాలానాం బీజాది కథనం :

శ్లో॥ శక్తీష్షోడశ పూర్వోక్తా బ్రాహ్మ్యాద్యా అష్టపత్రకే ।

భైరవాస్సంయుతాన్న్యస్యే ద్దశారే దిక్పతీన్ క్రమాత్ ॥

శ్లో॥ స్వస్వ బీజాదికాన్బీజ సమూహాః కథ్యతేఽధునా ।

మాంసం రక్తం విషం మేరుర్జలం వాయుభృగుర్వియత్ ॥

శ్లో॥ ఏతాని శశియుక్తాని పాశోమాయాంతిమా మాతా

వజ్రాద్యాన్విలిఖే త్సమ్య క్పంక్తి పత్రే ద్వితీయకే ॥

శ్లో॥ తిథిపత్రే మూలవర్ణా న్గాయత్ర్యర్ణైః ప్రవేష్టయేత్ ।

వాయ్వగ్నీ విలిఖేద్భూమిం మందిర ద్వితయాశ్రిషు ॥

శ్లో॥ భూర్జాదౌ యంత్రమాలిఖ్య జపం సంపాత సాధితం ।

బాహ్వాదౌ విధృతం దద్యా నృణాం కీర్తిం ధనం సుఖమ్ ॥

నౌకా :-

స్వప్నవారాహీ మాహ॥ వేదాదీతి॥ వేదాదీ=ఓం, మాయా=హ్రీం, హృత్=నమః, జలం=వః, పావకోరఃతైర్దీర్ఘోవా=రా, సదృక్ఖంహః=హి, మేధా=ఘః, సద్యయుక్ ఓయుతా=ఘో, రే స్వప్నం స్వరూపం॥ సగ్గిణౌ=తౌ,

ఠఃఠః, కృశానువల్లభా=స్వాహా.

వర్ణన్యాసమాహ॥ పాదేతి॥ లింగే కంఠే మూర్ధ్ని ఏకైకః॥ అన్యత్రత్ర ద్వౌద్వౌ॥ ధ్యానమాహ॥ కోలస్యాం=వరాహ వదనాం॥ దంష్ట్రాతలే వర్తమానయాఽచలయా వసుధయా శోభితాం॥ అసిలతాంకుశౌ దక్షయోః॥ కృష్ణపక్ష ఇత్యారభ్య వశగా ధ్రువమిత్యంత ఏకోవశ్యార్థం ప్రయోగః॥

నృకాకాజానాం=నరవాయసమేషాణాం, అసృజా=రుధిరేణ॥ వేష్టన మంత్రమాహ॥ సాధ్యమితి॥శిరః=స్వాహా॥ స్పష్టమన్యత్॥ మునిసప్తాక్షరః= సప్తసప్తత్యర్ణః॥ ఉక్త మార్గతః=పూర్వోక్త విధినా॥ యంత్రమాహ॥ కృత్వేతి॥ కామః=క్లీం, వాగ్భవం=ఐం, పాశం=ఆం, మాయాం=హ్రీం, సృణిం=క్రౌం, శ్రియం=శ్రీం, దీర్ఘంకవచం=హూం॥

పూర్వోక్తా ఉచ్చాటనాద్యాః॥ దిక్పాల బీజాన్యాహ॥ మాంసమితి॥ మాంసం=లఃరక్తం=రః, విషం=మః, మేరుః=క్షః, జలం=వః, వాయుః=యః , భృగుః=సః, వియత్=హః॥ ఏతాని శశియుక్తాని బిందుయుతాని॥

పాశః=ఆం, అంతిమా=చరమా, మాయా=హ్రీం॥ తిథిపత్రే=పంచదశదళే॥ గాయత్ర్యర్ణైర్వేదిక=గాయత్రీ వర్ణైః॥ భూమిమితి॥ చతురస్రద్వయ కోణేషు వాయ్వగ్ని యరేఫౌ లిఖేత్ ॥

భాస్కరీయం :- స్వప్న వారాహీ మంత్రం :-

జనులను వశీకరణముచేయు స్వప్న వారాహీ మంత్రము చెప్పబడుచున్నది. (ఇది 15 అక్షరముల మంత్రము) మంత్రం :- **"ఓం హ్రీం నమోవారాహి ఘోరే స్వప్నం ఠఃఠః స్వాహా"**

వినియోగము :-

అస్యశ్రీ స్వప్న వారాహీ మంత్రస్య। ఈశ్వర ఋషిః। జగతీ ఛందః। స్వప్న వారాహీ దేవతా। ఓం బీజం। హ్రీంశక్తిః। ఠఃఠః కీలకం। మమాభీష్టసిద్ధయే జపే వినియోగః॥

న్యాసము : (షడంగన్యాసము)

ఓం హ్రీం హృదయాయనమః। నమో వారాహి శిరసే స్వాహా। ఘోరే శిఖాయైవషట్। స్వప్నం కవచాయ హుమ్ । ఠఃఠః నేత్రత్రయాయ వౌషట్। స్వాహా అస్త్రాయఫట్॥

వర్ణన్యాసము :-

ఓం నమః-దక్షపాదే । హ్రీం నమః-వామపాదే। నం నమః లింగే।

మోం నమః-దక్షకటౌ । వాం నమః-వామకటౌ। రాం నమః కంఠే ।

హిం నమః-దక్షగండే । ఘోం నమః-వామగండే । రేం నమః దక్షనేత్రే

।

స్వం నమః-వామనేత్రే।ప్నం నమః-దక్షకర్ణే । ఠఃనమః-వామకర్ణే ।

ధ్యానము :-

మేఘముతో సమానమైన శ్యామల (నల్లని) రంగు (మేనిఛాయ) గలది, సుందరమైన స్తనములుకలది, మూడు కండ్లు గలది, వరాహము వంటి ముఖముకలది, మస్తకమున (తలలో) చంద్రకళను ధరించినది, దంతములతో భూమిని యెత్తి ప్రకాశించునది, చేతులందు కత్తి, డాలు, (చర్మము) పాశము, అంకుశములను ధరించినది, గుర్రముపై స్వారి చేయునది, వివిధ అలంకారములతో శోభిల్లునది యగు వారాహీదేవిని ధ్యానించాలి.

జపసంఖ్యాదులు :-

ఈ మూలమంత్రమును ఒక లక్షజపించి, నీలికమలములు (నల్లకలువలు) తిలలు (నువ్వులు) తో జపదశాంశము హోమము చేసి ఇంతకు ముందు చెప్పినట్లు పీఠము మీద ఈమె పూజను చేయాలి.

ఆవరణ పూజ :-

త్రికోణమున దేవిని పూజించి, షట్కోణమున అంగపూజను చేయాలి. షోడశ దళములందు చెప్పబడిన 16 శక్తులను పూజించాలి. అష్టదళములందు అష్టభైరవులను మాతృకలతో సహపూజించాలి. 1వ దశ దళములందు దిక్పాలకులను, 2వ దశ దళములులందు ఆ దిక్పాలకుల ఆయుధములను పూజించి, తర్వాత నిర్ణీత సంఖ్యలో మంత్రజప పురశ్చరణచేయాలి. ఈవిధముగా చేసిన మంత్రసిద్ధి - మంత్రసిద్ధిని పొందిన సాధకుడు కామ్య ప్రయోగములు చేయుటకు అర్హుడు అవుతాడు.

ఆవరణ పూజా విధి వివరణము :-

39వ శ్లోకమున వర్ణింపబడిన స్వప్నవారాహీదేవి స్వరూపమును ధ్యానించి మానసోపచారములతో పూజించి విధి విధానముగా శంఖమును

స్థాపించి 9వ తరంగము 9వశ్లోకములో చెప్పిన విధముగా పీఠదేవతలు, పీఠశక్తులపూజచేసి, "ఓం హ్రీం సర్వశక్తి కమలాసనాయ నమః" మంత్రముతో దేవికి ఆసనమును కల్పించి దేవీ స్వరూపమును ధ్యానించి మూలమంత్రముతో ఆమె మూర్తిని (రూప మును) కల్పించి ఆవాహనాది ఉపచారములతో విధియుక్తముగా దేవిని పూజించాలి.

నోట్ : ఇచట శంఖము అనగా పుర్రె కాబోలు-పి.బి.ఆర్.శర్మ.

పూజా యంత్రము :-

త్రికోణము, దానిపైన షట్కోణము, దానికిపైన షోడశ (16)దళ పద్మము, దానికిపైన అష్టదళపద్మము, దానికిపైన దశ (10) దళపద్మము, దానికిపైన మరియొక దశదళపద్మము లిఖించిన అది స్వప్న వారాహి పూజాయంత్రమగును.

ఆవరణపూజావిధి : (ప్రయోగము) :-

ముందు చెప్పబడినట్లు పీఠముమీద ధ్యాన ఆవాహనాది ఉపచారములతో దేవీ పూజనుచేసి ఆవరణ పూజను చేయాలి. మొదట త్రికోణమునందు మూల మంత్రముతో దేవిని పూజించాలి. తర్వాత షట్కోణములందు క్రింది మంత్రాలతో అంగపూజ చేయాలి.

"ఓం హ్రీం హృదయాయనమః నమోవారాహి శిరసే స్వాహా ।

ఘోరే శిఖాయై వషట్ । స్వప్నం కవచాయ హుమ్ ।

ఠః ఠః నేత్రత్రయాయ వౌషట్ । స్వాహా అస్త్రాయ ఫట్॥"

తర్వాత 16 దళములందు ఉచ్చాటనీ మొదలగు 16 శక్తులను వారి నామ మంత్రములతో పూజించాలి.

"ఓం ఉచ్చాటన్యై నమః ఓం ఉచ్చాటనీశ్వర్యై నమః

ఓం శోషిణ్యై నమః ఓం శోషిణ్యైశ్వర్యై నమః

ఓం మారణ్యై నమః । ఓం మారణీశ్వర్యై నమః

ఓం భీషణ్యై నమః ఓం భీషణీశ్వర్యై నమః

ఓం త్రాసన్యై నమః ఓం త్రాసనీశ్వర్యై నమః

ఓం కంపన్యై నమః ఓం కంపనీశ్వర్యై నమః ।

ఓం ఆజ్ఞావివర్తిన్యై నమః । ఓం ఆజ్ఞావివర్తి నీశ్వర్యై నమః ।
ఓం వస్తు జాతే శ్వర్యై నమః । ఓం సర్వసంపాదనీశ్వర్యై నమః ।"

తర్వాత అష్టదళములందు మాతృకాసహిత అష్టభైరవులను తూర్పుదిక్కుతో మొదలుపెట్టి పూజించాలి.

"ఓం అసితాంగ బ్రాహ్మీభ్యాం నమః॥ ఓం రురు మాహేశ్వరీభ్యాం నమః॥ ఓం చండకౌమారీభ్యాం నమః॥ ఓం క్రోధ వైష్ణవీభ్యాం నమః॥ ఓం ఉన్మత్త వారాహీభ్యాం నమః॥ ఓం కాపాలీంద్రాణీభ్యాం నమః॥ ఓం భీషణ చాముండాభ్యాం నమః॥ ఓం సంహారమహాలక్ష్మీభ్యాం నమః॥"

తర్వాత 1వదశ దళములందు ఇంద్రాది దిక్పాలను వారి వారి దిశలందున్న దళములందు పూజచేయాలి.

"ఓం లం ఇంద్రాయదేవాధి పతయే నమః । (తూర్పు)
ఓం రం అగ్నయే తేజోధిపతయే నమః । (ఆగ్నేయం)
ఓం యం యమాయ ప్రేతాధిపతయే నమః । (దక్షిణం)
ఓం క్షం నిర్వృతయే రక్షోధిపతయే నమః । (నైరుతి)
ఓం వం వరుణాయ జలాధిపతయే నమః । (పశ్చిమం)
ఓం యం వాయవే ప్రాణాధిపతయే నమః । (వాయువ్యం)
ఓం సం సోమాయ తారాధిపతయే నమః । (ఉత్తరం)
ఓం హం ఈశానాయ గణాధిపతయే నమః । (ఈశాన్యం)
ఓం ఆం బ్రహ్మణే ప్రజాధిపతయే నమః ।(ఊర్ధ్వ – ఈశాన్యతూర్పులమధ్య)
ఓం హ్రీం అనంతాయ నాగాధిపతయే నమః॥
(అధో-వాయువ్య ఉత్తరములమధ్య)

తర్వాత రెండవ దశదళములందు ఆయాదిక్పాలకుల వజ్రాది ఆయుధములను పూజించాలి.

"ఓం వం వజ్రాయ నమః । ఓం శం శక్తయే నమః ।
ఓం దం దండాయ నమః । ఓం ఖం ఖడ్గాయ నమః । ఓం పాం పాశాయ నమః

ఓం అం అంకుశాయ నమః ఓం గం గదాయై నమః। ఓం శూం శూలాయ నమః

ఓం పం పద్మాయ నమః। ఓం చం చక్రాయ నమః॥"

ఈవిధముగా ఆవరణ పూజచేసి ధూపదీప నైవేద్యాది ఉపచారములతో విధియుక్తముగా వారాహీదేవిని పూజించి తర్వాత మూలమంత్రమును యధాశక్తిగా పురశ్చరణము చేసిన మంత్రము సిద్ధించును. మంత్ర సిద్ధిని పొందిన తర్వాతనే సాధకుడు కామ్య ప్రయోగములను చేయవలెను.

కామ్య ప్రయోగములు :-

కొబ్బరినీరు మంచితీర్థములతో తర్పణ లిచ్చిన సాధకునకు సమస్త కోరికలు, ధన సంబంధమైన కార్యములు, కామ్య స్త్రీ సిద్ధి, నెరవేరును. (లభించును)

కృష్ణపక్ష అష్టమి లేక చతుర్దశినాడు దీక్షను ప్రారంభించి, నాల్గురోడ్లకూడలి యందుగాని, నది ఒడ్డులందుగాని, కుమ్మరివాని ఇంటియందుగాని యున్న మట్టిని సేకరించి అందుధత్తూర (ఉమ్మెత్త) రసమును కలిపి యెవరిని వశీకరణముచేసికొన దలచెనో ఆవ్యక్తి యొక్క ఆకారముగల అందమైన బొమ్మను (ఆమట్టి ముద్దతో) తయారు చేయాలి.

తరువాత శవముమీద కప్పిన బట్టను సంపాదించి, దానిపై మనిషి, కాకి, మేక, చితాభస్మములతో తయారైన రంగు (కాటుక/నీరు కలిపిన ముద్ద)తో "స్వప్న వారాహీ వశీకరణ" యంత్రాన్ని లిఖించాలి (వ్రాయలి.) (యంత్రము పుస్తకము చివరలో ఇచ్చితిని.) ఆ యంత్రానికి ప్రాణప్రతిష్టచేసి, ఆ బొమ్మయొక్క హృదయ స్థానమున ఆ యంత్రమునుంచి పూర్వోక్తరీతిగా దానిని పూజించాలి. రాత్రి సమయ మున ఏకాంతములో దానిని ముందుంచుకొని 1008 సార్లు ఏకాగ్రచ్తిముతో మంత్ర జపము చేసి, తర్వాత మరల పునఃపూజ చేయాలి. ఈ విధముగా చేసిన సాధకునకు మనుష్యులు, స్త్రీ, రాజా, రాజుయొక్క ప్రియజనులు, సింహములు, ఏనుగులు, మృగములు, ఇతర క్రూర ప్రాణులు నిశ్చయముగా అతని వశమగును.

మనసునందు అతని కార్యమును తలంచుకొని నిర్జనస్థలము నందు నిద్రించిన, ఆకార్యమును గూర్చి సాధకుని కలలోదేవి కన్పించి వివరించును.

స్వప్న వారహీ ధారణ యంత్రము :-

ఇప్పుడు సర్వసిద్ధి దాయకమైన స్వప్న వారహీ దేవియొక్క మహాయంత్రమును గూర్చి చెప్పుచున్నాను.

"మొదట త్రికోణము, పైన షట్కోణము, పైన షోడశ (16)దళములు, పైన దశ (10) దళములు, దానికిపైన మరియొక దశదళములు, దానికిపైన అష్టదళములు, పంచదళములు, భూపురము, (రెండురేఖలతో) నిర్మించాలి. త్రికోణమున "క్లీం" షట్కోణమున వరుసగా "ఐం ఆం హ్రీం క్రీం శ్రీం హూం" లిఖించాలి. షోడశదళము లందు పూర్వము చెప్పబడిన 16 శక్తులను, అష్టదళములందు అష్టమాతృకా సహిత అష్టభైరవులను, మొదటి దశదళములందు దిక్పాలకుల బీజములు(లం, రం, మం, క్షం, వం, యం, సం, హం, ఆం, హ్రీం) ను రెండవదశ దళములందు దిక్పాలకుల ఆయుధములను, ఆపైన పంచదశపత్రములందు మూలమంత్ర వర్ణములు వైదికగాయత్రీ వర్ణములతో బాటు వ్రాయలి. భూపురము (రెండురేఖల) కోణములందు వాయు (యం), అగ్ని (రం) బీజములను లిఖించాలి.

భోజ (భూర్జ) పత్రము (నేడుతాటియాకు) పై సంపాతితనెయ్యి తో యంత్రమును లిఖించి, మూల మంత్రమును జపించి భుజములేక కంఠమునకు ధరించిన ఆవ్యక్తికి కీర్తి, ధనము, సుఖము లభించును. (అనుబంధంలో 25వ యంత్రం చూపబడినది.)

మూలము : "వార్తాళీ" దేవతా :-

వార్తాళీ మంత్రః :-

శ్లో॥ బహునా కిమిహోక్తేన వారాహీష్టం ప్రయచ్ఛతి ।
వాగ్బీజ పుటితా భూమిర్నమోంతే భగవత్యథ॥

శ్లో॥ వార్తాళీ వారాగర నం సదృగ్వారాహీ వాపదం ।
రాహముఖితతో బీజత్రయం పూర్వోదితం వదేత్ ॥

శ్లో॥ అందే అంధిని హృదయం రుంధే రుంధిని హృత్తథా ।
జంభే జంభిని హృత్పశ్చాన్మోహే మోహిని హృత్పునః॥

శ్లో॥ స్తంభే స్తంభిని హార్దాంతే పునర్బీజత్రయం వదేత్ ।
సర్వదుష్ట ప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్పదమ్ ॥

శ్లో॥ చిత్తచక్షుర్ముఖగతి జిహ్వాస్తంభం కురుద్వయం ।
శీఘ్రం వశ్యం కురు ద్వంద్వం త్రిబీజీర చతుష్టయమ్ ॥

శ్లో॥ సర్గాఢ్యం వర్మ ఫట్ స్వాహా వేదరుద్రాక్షరోమనుః
ప్రణవాదిర్మునిశ్ఛందః శివోతి జగతీ తథా ॥

శ్లో॥ వార్తాలీ దేవతా ప్రోక్తా వార్తాలీ హృదయం స్మృతం ।
వారాహీతి శిరః ప్రోక్తం శిఖావారాహ ముఖ్యపి॥

శ్లో॥ అందే అంధిని వర్మోక్తం రుంధేరుంధిని నేత్రకం ।
జంభే జంభిని చాస్త్రం స్యాత్తతోధ్యాయేత్తు దేవతాం ॥

వార్తాలీ ధ్యానమ్ :-

శ్లో॥ రక్తాం ఘోరుహ కర్ణికోపరిగతే శావాసనే సంస్థితాం ।
ముండస్రక్పరి రాజమాన హృదయాం నీలాశ్మ సద్రోచిషామ్ ।
హస్తాబ్జైర్ముసలం హలా భయవరాన్ సంబిభ్రతీం సత్కుచాం ।
వార్తాలీమరుణాంబరాం త్రినయనాం వందే వరాహాననామ్ ॥

వార్తాలీ జప-పీఠ దేవతాద్యర్చన కథనమ్ :-

శ్లో॥ తత్సప్తదశసహస్రం ప్రజపేత్తద్దశాంశతః
తిలైర్బంధూక కుసుమై ర్జుహుయాన్మధురాన్వితైః ॥

శ్లో॥ పూజాయంత్రమథోవక్ష్యే జపాది నవశక్తికం ।
స్వర్ణేరూప్యే తథాతామ్రే భూర్జే పత్రేథదారుణి ॥

శ్లో॥ లిఖే ద్గోరోచనా రాత్రి చందనాగురు కుంకుమైః

వార్తాలీ పూజనయంత్రోద్ధారః :-

యోని పంచాస్ర షట్కోణాష్టపత్ర శతపత్రకం ॥

శ్లో॥ సహస్రదళ భూబింబ సంపీఠ ద్వార సంయుతం ।
కైలాసాచల మధ్యస్థం పీఠమేతద్విచింతయేత్ ॥

శ్లో॥ తత్రావాహ్యయజేద్దేవీ ముపచారైర్మనోహరైః
త్రికోణ మధ్యే దేవేశం తదగ్న్యాదిషు చాంగకమ్ ॥

శ్లో॥ వార్తాళీ చాపి వారాహీ పూజ్యా వారాహముఖ్యపి ।
త్రికోణేష్వథ పంచాస్రేష్వం ధీనీరుంధినీ తథా ॥

శ్లో॥ జంభినీ మోహినీ చాపిస్తంభినీ జ్యాతు పంచమీ ।
షట్కోణేషు పునః పూజ్యాఢాకినీ రాకినీ తథా ॥

శ్లో॥ లాకినీ కాకినీ చాపి శాకినీ హాకినీ పునః।
షట్కోణ పార్శ్వయోః పూజ్యం స్తంభినీ క్రోదినీద్వయమ్ ॥

శ్లో॥ ముసలేష్ట వరౌత్వాద్యా కపాలహాల భృత్పరా ।
షట్కోణాగ్రే యజేచ్ఛండో చ్ఛందం తస్యాః సుతోత్తమమ్ ॥

వార్తాళీ సుత ధ్యానమ్ :-

శ్లో॥ శూలం నాగం చడమరుం కపాలం దధతం కరైః ।
ఇంద్రనీలనిభం నగ్నం జటాభార విరాజితిమ్ ॥

శ్లో॥ అష్టపత్రేషు వార్తాళీ ముఖం దేవ్యష్టకం యజేత్ ।
శతపత్రేషు సంపూజ్యా రుద్రార్కా వసవోశ్వినౌ ॥

శ్లో॥ త్రిరేకై కోంత్య పత్రేతు జంభినీస్తంభినీ యుతా ।
శతకోణాగ్రతః పూజ్యస్సింహో మహిష సంయుతః॥

శ్లో॥ సహస్రపత్రే వారాహీం పూజయేత్తు సహస్రశః॥

వారాహీ మంత్రః :-

అంకుశోజేంత వారాహీ నమోంతస్తన్మనుః స్మృతః॥

శ్లో॥ భూపురద్వార దేశేతు వటుకం క్షేత్రపాలకమ్ ।
యోగినీం గణనాధంచ తత్తన్మంత్రైః ప్రపూజయేత్ ॥

వటుక మంత్రః :-

శ్లో॥ ఫాంతస్సబిందుర్వటుకోజేంతో హృత్సప్తవర్ణకః॥

క్షేత్రపాల మంత్రః :-

మేరు శశ్శియుతః క్షేత్రపాలాయనమసాన్వితః॥

యోగినీ మంత్రః :-

శ్లో॥ అష్టార్లశ్శేష యుగ్వాయుః సచంద్రో యోగినీపదం ।

గణేశమంత్రః :-

ఖ్రైనమోంతస్సప్తవర్ణాః ఖాంతశ్చంద్రాన్వితోగణః॥

శ్లో॥ పతయే హృచ్ఛాష్టవర్ణాః ప్రోక్తాస్తే మనవః క్రమాత్ ।

దిక్పాలా నాయంథ్ధైర్యుక్తాన్దిక్షు సంపూజయేత్తతః॥

శ్లో॥ పూజాంతే వటుకాదిభ్యో బలిమంత్రైర్బలిం హరేత్ ।

బలిదానోచితామంత్రాః కీర్త్యంతేఖిల సిద్ధిదాః॥

వటుకస్యబలిమంత్రః :-

శ్లో॥ ఏహ్యేహీతి పదంప్రోచ్య దేవీ పుత్రేతి కీర్తయేత్ ।

వటుకాంతే నాథ కపిల జటాభార భాసుర ॥

శ్లో॥ త్రినేత్ర జ్వాలా శబ్దాంతే ముఖసర్వజలం సదృక్ ।

ఘ్నాన్నాశయయుగం సర్వోపచార సహితం బలిమ్ ॥

శ్లో॥ గృహ్ణాయుగ్మం వహ్నిపత్నీ శర పంచాక్షరో మనుః॥

వటుకస్య బలిందద్యాదనేన శ్రద్ధ యాన్వితః॥

క్షేత్రపాల బలిమంత్రః :-

శ్లో॥ మేరుష్షడ్దీర్ఘయుగ్వర్మస్థాక్షేత్ర పదంవదేత్ ।

పాలేశ సర్వకామంచ పూరయానల వల్లభా ॥

శ్లో॥ త్రయోవింశతి వర్ణాఢ్యః క్షేత్రపాలమనుర్మత

యోగినీ నామథోమంత్రః పద్యరూపః ప్రపర్యతే॥

యోగినీ బలిమంత్రః :-

శ్లో॥ ఊర్ధ్వం బ్రహ్మాండతోవాదివిగగనతలే భూతలే నిష్కళే వా।

పాతాళేవా తళేవా సలిల పవనయోర్యత్రకుత్రస్థితా వా ।

క్షేత్రే పీఠోపపీఠాధిషుచ కృతపదా ధూపదీపాదికేన ।

ప్రీతాదేవ్యస్సదా నఃశుభ బలివిధినా పాంతు వీరేంద్ర వంద్యాః॥

శ్లో॥ యాంయోగినీభ్యః స్వాహాంతో భూమి నందాక్షరో మనుః॥

యోగినీనాం బలిందద్యాదనేన విధిపూర్వకమ్

గణేశ బలిమంత్రః :-

శ్లో॥ దీర్ఘత్రయేందుయుక్తేందుః శార్గీ గణపతార్ణకాః।
మారుతో భగవాంస్తోయం రవరాంతేదసర్వచ ॥

శ్లో॥ జనం మే వశమానంతే యస్సర్వో లోహితో హలీ ।
దీర్ఘోర సహితం ప్రాంతే బలింగృహ్ణయుగం శిరః॥

తత్తద్దేవతానాం, ముద్రాకథనం :-

శ్లో॥ గణేశ బలిమంత్రోయం గగనశ్రుతి వర్ణవాన్ ।
ఏవంతేభ్యో బలిందత్వా స్వస్వముద్రాం ప్రదర్శయేత్ ॥

శ్లో॥ అంగుష్ఠం తర్జనీయుక్తం దర్శయేద్వటుకేబలౌ ।
అంగుష్ఠానామికేవామే క్షేత్రపాలబలౌ మతా ॥

ఏషాణాం మంత్రాణాం సాధన ప్రకారః :-

శ్లో॥ కించిద్వక్రీకృతా మధ్యా గణనాథ బలౌస్మృతా ।
అనామామధ్యమాంగుష్ఠా యోగినీనాం బలౌపునః॥

శ్లో॥ ఏవం సంపూజ్య సంస్తుత్య నత్వాత్మన్యుప సంహరేత్ ।
సిద్ధమంత్రః ప్రకుర్వీత ప్రయోగాంఛివ భాషితాన్ ॥

శ్లో॥ హరిద్రయాచందనేన లాక్షయాగురుణాపి చ ।
పురేణ వివిధై ర్మాస్యై ర్జుహుయాదిష్ట సిద్ధయే ॥

శ్లో॥ హరిద్రామాలయా కుర్యాజ్జపఃస్తంభన కర్మణి ।
స్ఫాటికైః పద్మబీజైశ్చ రుద్రాక్షై శ్శుభకర్మణి ॥

శ్లో॥ స్వర్ణాదిపాత్రైస్సురయా బంధూక కుసుమైస్తిలైః।
వారాహీం తర్పయేత్సమ్యక్ కామసంపూర్తయే నరః ॥

శ్లో॥ చతుశ్శతంతుతాపిచ్ఛైః జుహుయాత్ స్తంభనేచ్ఛయా ।
లాజచూర్ణతిలైః కుర్యాత్థరమేషాసృజాన్వితైః ॥

శ్లో॥ పిండం మనోహరంతంతు పూజయేత్తర్పయేదపి ।
సపత్నసదనం స్యాంగమేతస్మై వినివేదయేత్ ॥

శ్లో॥ కుండే పిండం నిధ్యాయాముం జుహుయాత్తత్రచాయుతం ।

ఏకవింశతి రాత్రీషు లాజైరక్త సమన్వితైః ॥

శ్లో॥ ఏవంకృతే వైరి బృందం భక్ష్యతే యోగినీగణైః ।

శకటాభిదం మహాదేవ్యా వార్తాళీస్తంభన యంత్రోద్ధారః :-

అథయంత్రం మహాదేవ్యాః ప్రోచ్చతే శకటాభిధమ్ ॥

శ్లో॥ విలిఖ్యతారే సాధ్యాఖ్యం భూబీజేన ప్రవేష్టయేత్ ।

ఉకారేణ చ సంవేష్ట్య భూపురం పరితోలిఖేత్ ॥

శ్లో॥ అష్టవజ్రాన్వితం వజ్రప్రాంతే ప్రణవమాలిఖేత్ ।

వజ్రమధ్యే సాధ్యనామ లిఖేత్కర్మ సమన్వితమ్ ॥

శ్లో॥ ధరాబీజేన సంవేష్ట్యం భూపురం మూల విద్యయా ।

బహిరంకుశ సంవీతం ఋంటీశేన ప్రవేష్టయేత్ ॥

శ్లో॥ ఏతద్యంత్రం సమాలిఖ్య నూత్నే కౌలాలఖర్పరే ।

కృష్ణ పుష్పైస్సమభ్యర్చ్య నిఃక్షిపేత్వరివేశ్మని ॥

శ్లో॥ రిపుముచ్చాటయే చ్ఛీఘ్రం స్థితం వర్షశతాన్యపి ।

వాదిత్రే యంత్రమాలిఖ్య వాదయేత్సమరాంతరే ॥

శ్లో॥ శ్రుత్వాతద్రవసంత్రస్తాః పలాయంతే విరోధినః॥

పాషాణే లిఖితం రాత్ర్యా పీతపుష్పేషు నిఃక్షిపేత్ ॥

శ్లో॥ సంపూజితమధోవక్త్రం వాచం సంస్తంభయేద్ద్విషామ్ ।

తాపకార్యగ్ని నిఃక్షిప్తం జలేదోషప్రదం భవేత్ ॥

శ్లో॥ సాధ్యర్షతరుగర్భస్థం శత్రూణాం దుఃఖదాయకం ।

కింబహూక్తేన సర్వేష్టం సాధయే త్సాధితం నృణామ్ ॥

ఇతి శ్రీ మంత్ర మహోధధే ప్రథమ లహర్యాం బకళాది మంత్ర కథనం నామ దశమస్తరంగః॥

నౌకా :-

వార్తాళీమాహ॥ వాగితి॥ భూమిః=గ్లౌం, సావాగ్బీజేన పుటితా తన్మధ్యస్థ ఐం గ్లౌం ఐం ఇతి॥ సదృక్ గగనంహి॥ పూర్వోదితం బీజత్రయం ఐం గ్లౌం ఐం ఇతి॥ హృదయం=నమః॥ హృన్నమః॥ హార్దం=నమః॥

బీజత్రయం=ఐం గ్లౌం ఐం ఇతి॥ త్రిబీజీ=ఐం గ్లౌం ఐం ఇతి॥ సర్గాద్యం చతుష్టయం= ఠః ఠః ఠః ఠః॥ వేదరుద్రాక్షరః=చతుర్దశోత్తర శతార్ణః॥

పూజాయంత్రమాహ॥ యోనీతి॥ యోనిః=త్రికోణం॥ భూబింబం=చతురస్రం॥ అగ్న్యాదిషు తస్యాదేవ్యా అగ్న్యాదిషు అగ్నినిర్ఋతి వాయ్వీశానాది దిశాసు॥ అంగకం= షడంగాని॥ యజేదితి పూర్వేణాన్వయః ॥ స్తంభినీ ధ్యానే ఇష్టోవరోదక్షే, మునలం వామే॥ పరా=క్రోధినీ॥ కపాలహలభృత్॥ కపాలందక్షే॥ దేవీసుతాయ చండోచ్చండాయ నమ ఇతి సుత పూజా॥

సుత ధ్యానమాహ॥ శూలమితి॥ డమరు కపాలే దక్షయోః॥ శూలనాగౌ వామయోః॥ వార్తాళీముఖం=వార్తాళ్యాది॥ దేవ్యష్టకమనంతరోక్తం వార్తాళీ వారాహీ వరాహ ముఖ్యందినీ రుంధినీ జంభినీ మోహినీ స్తంభినీ సంజ్ఞకం॥ రుద్రా=ఏకాదశ॥ వీరభద్రాయ నమః॥ అర్కా=ద్వాదశధాత్ర్యాదయః॥ వసవః =అష్టౌ॥ ధరాదయః॥ అశ్వినౌనాసత్యదస్రౌ॥ ఏకైకః పత్రత్రికే పూజ్యః॥ ఏవం నవనవతిః॥ చతమపత్రేతు జంభినీస్తంభినీభ్యాం నమ ఇతి॥ వారాహీ మంత్ర మాహ॥ అంకుశ ఇతి॥ క్రోం వారాహ్యై నమః ఇతి మంత్రేణ సహస్ర వారం వారాహీ మేవ పూజయేత్॥

వటుక మంత్రమాహ॥ ఫాంత ఇతి॥ ఫాంతో=వః॥ "వం వటుకాయ నమః" ఇతి॥ క్షేత్రపాల మంత్రమాహ॥ మేరురితి॥ మేరుః=క్షః" "క్షం క్షేత్రపాలాయనమః" ఇతి॥ యోగినీ మంత్రమాహ॥ అష్టార్ణఇతి॥ వాయుః =యః॥ శేషయుక్ అయుతః సచంద్రోబిందుయుతశ్చ "యాం యోగినీభ్యోనమః" ఇతి॥ గణేశమంత్రమాహ॥ ఖాంత ఇతి॥ ఖాంతో =గః । "గం గణపతయే నమః" ఇతి॥

వటుకస్య బలిమంత్రమాహ॥ ఏహీతి॥ సదృక్ జలమియు తోవః =వి॥ వహ్నిపత్నీ=స్వాహా॥ స్వరూపమపరం॥ శరపంచాక్షరః =పంచపంచాశదర్ణః॥ యథా "ఏహ్యేహిదేవీపుత్ర వటుక నాత కపిల జటాభార భాసుర త్రినేత్ర జ్వాలాముఖ సర్వ విఘ్నాన్నాశయ నాశయ సర్వోపచార సహితం బలిం గృహ్ణ గృహ్ణ స్వాహా" ఇతి॥ క్షేత్రపాల బలి మంత్రమాహ॥ మేరురితి॥ మేరుః=క్షః॥ షడ్దీర్ఘయుక్ "క్షాం క్షీం క్షూం క్షైం క్షౌం క్షః హుంస్థాన క్షేత్రపాలేశ సర్వకామం పూరయ స్వాహా" ఇతి॥

యోగినీ బలిమంత్ర మాహ॥ ఊర్ధ్వ మిత్యాది ॥ స్వాహాంతః

స్వరూపమేవ భూమి నందాక్షరః ఏకనవతి వర్ణః వద్యేనసహ॥

గణేశ బలిమంత్రమాహ॥ దీర్ఘేతి॥ శార్గీ గః॥ దీర్ఘత్రయేందు యుక్ ॥ గాం గీంగూం। సేందుర్గం । మారుతో=యః భగవాన్ యే యుతః= యే॥ తోయం =వహ॥ లోహితః=పః॥ దీర్ఘే హలీచ । శిరః స్వాహా॥ గగన శ్రుతి వర్ణవాన్=చతుర్వింశదర్ణః॥ యథా -

"ఓం గాంగీం గూం గం గణపతయే వరవరద సర్వజనం మే వశమానయ సర్వోపచార సహితం బలింగృహ్ణ గృహ్ణ స్వాహా" ఇతి॥ తాపిచ్ఛంనామ= తమాల పుష్పం। లాజానం చూర్ణయుతైస్తిలైః ఖరమేష రుధిరయుతైః॥

సపత్నసదనం=శత్రుగృహం। ఏతస్మై పిండాయ ॥ యంత్రమాహ॥ విలిఖ్యేతి॥ తారే=ప్రణవే॥ సాధ్యాఖ్యం=సాధ్యనామ। భూబీజేన=గ్లౌం ఇతి బీజేన॥ కర్మసమన్వితం= అముక ముచ్చాటయ ఇతి క్రియా యుతం ॥

ధరాబీజం, తదేవ॥ అంకుశః=క్రోం ఝింటీశః=ఏకారః॥ నూత్నే=నవీనే॥ రాత్ర్యా=హరిద్రయా। పాషాణే లికిత్వాగ్నౌ నిఃక్షిప్తం తాపకారి॥ సాధ్యర్ష=తరవః॥ సాధ్యస్య = యజ్జన్మనక్షత్రం తస్యవృక్షమధ్యేక్షిప్తం తేషాం దుఃఖదం॥ మేతద్యంత్రం సర్వేష్టం సాధయేత్ ॥

"ఇతి శ్రీమంత్ర మహోధధి వ్యాఖ్యాయాం నౌకాయాం బకళాది నిరూపణం నామ దశమస్తరంగః॥

భాస్కరీయం :- :-

వార్తాళీ మంత్రము :- (మూలమంత్రము)

"ఓం ఐం గ్లౌం ఐం నమో భగవతి వార్తాళి వారాహి వారాహి వారాహముఖి ఐం గ్లౌం ఐం అంధే అంధిని నమో రుంధే రుంధిని నమో జంభే జంభిని నమోస్తంభే స్తంభిని నమో ఐం గ్లౌం ఐం సర్వ దుష్టప్రదుష్టానాం సర్వేషాం వాక్చిత్త చక్షుర్ముఖగతి జిహ్వా స్తంభం కురు కురు శీఘ్రం వశ్యం కురు కురు ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః ఠః హుం ఫట్ స్వాహా" (114 అక్షరముల మంత్రము)

వినియోగము :-

"అస్య శ్రీవార్తాళీ మంత్రస్య । శివఋుషిః॥ అతిజగతీ ఛందః॥ వార్తాళీ దేవతా। మమాఖిలాప్తయే జపే వినియోగః"

షడంగన్యాసము :-

వార్తాళీ హృదయాయనమః। వారాహీ శిరసే స్వాహా। వారాహముఖీ శిఖాయై వషట్। అంధే అంధిని కవచాయ హుమ్। రుంధే రుంధిని నేత్రత్రయాయ వౌషట్। జంభే జంభిని అస్త్రాయ ఫట్॥"

ధ్యానము :-

ఎర్రతామరపద్మముయొక్క కర్ణికపై శవమును ఆసనముగా చేసికొని విరాజిల్లునది, ముండమాల (కపాలములదండ) తో శోభించు చున్న హృదయము గలది, నీలమణులతో సమానమైన కాంతి గలది, చేతులందు ముసలము హలము (నాగలి) అభయ, వరద ముద్రలను ధరించినది, సుందరమైన స్తనములుగలది, ఎర్రని వస్త్రములను ధరించినది, మూడు కన్నులుగలది, వరాహ ముఖము గలది, యగు వార్తాళీ దేవికి నమస్కరించుచున్నాను.

జపసంఖ్య-హవనాదులు :-

ఈ మూలమంత్రమును17వేలు జపముచేసి మధుర మిశ్రితతిలలు, బంధూక పుష్పములతో జపదశాంశము హోమము చేయాలి.

పూజాయంత్రము :-

యంత్రమును బంగారము /వెండి/రాగి రేకుపై గాని, భూర్జపత్రముపై (ఇది ఒక చెట్టుఆకు, దళసరిగా,టేకు ఆకువలె పెద్దదిగా వుంటుంది. ఇది హిమాలయ ప్రాంతములలో పూర్వము విరివిగా లభించేదట ఇప్పుడున్నదో లేదో తెలియదు) గాని కర్రపైగాని గోరోజనము, పసుపు, మంచి గంధము, అగరు, కుంకుమల మిశ్రమముతో వ్రాయలి. యంత్రమున 'త్రికోణము, పంచకోణము, షట్కోణము, అష్టదళము, శతదళము, సహస్రము, నాలుగు ద్వారములతో భూపురము' లిఖింప బడును. (అనుబంధంలో26వయంత్రం ఈయబడినది. చూడుదు.)

పీఠపూజ :-

కైలాసపర్వత మధ్యలోనున్న పీఠమును ధ్యానించి (మనము యంత్రము/దేవి చిత్రపటము నుంచగలచిన పీఠమును కైలాసపర్వతము మధ్యలో నున్నట్లుగా భావించి) దానిపైకి దేవికి ఆవాహనము చెప్పి ఆమెను అన్ని ఉపచారములతో పూజించాలి.

ఆవరణపూజ :-

మొదటగా త్రికోణము మధ్యలో మూలమంత్రముతో వార్తాళీ దేవిని పూజించి, ఆగ్నేయ కోణముతో మొదలుపెట్టి దిశలందు క్రింది మంత్రములతో షడంగ పూజచేయాలి.

"వార్తాళీ హృదయాయనమః వారాహీ శిరసే స్వాహా । వారాహముఖీ శిఖాయై వషట్ । అంధే అంధిని కవచాయ హుమ్ । రుంధేరుంధిని నేత్రత్రయాయ వౌషట్ జంభేజంభిని అస్త్రాయ ఫట్ ।

తర్వాత త్రికోణమునందలి మూడు కోణములందును "ఓం వార్తాళ్యై నమః ఓం వారాహ్యై నమః ఓం వారాహముఖ్యై నమః॥" అని పూజించాలి.

తర్వాత పంచకోణములందును "ఓం అంధిన్యై నమః ఓం రుంధిన్యై నమః ఓం జంభిన్యై నమః ఓం మోహిన్యై నమః । ఓం స్తంభిన్యై నమః॥" అని పూజించాలి.

తర్వాత షట్కోణములందును "ఓం ఢాకిన్యై నమః ఓం రాకిన్యై నమః । ఓం లాకిన్యై నమః ఓం కాకిన్యై నమః ఓం శాకిన్యై నమః ఓం హాకిన్యై నమః" అని పూజించాలి.

తర్వాత షట్కోణమునకు రెండు వైపులా 1. ముసలము వరదముద్రలతో శోభించు స్తంభినీదేవిని 2. రెండు చేతులందు "కపాలము హాలము" లను ధరించిన క్రోధినీ దేవిని ధ్యానించి,పూజించాలి.

తర్వాత 3. వార్తాళీదేవి పుత్రుడైన చండోచ్చండుని 84వ శ్లోకమున వర్ణింపబడిన స్వరూపమును ధ్యానించి (స్మరించి) షట్కోణముయొక్క అగ్రభాగమున పూజించాలి. ఈ మూడింటికి మంత్రములు :-

"ఓం స్తంభిన్యై నమః । ఓం క్రోధిన్యై నమః । ఓం చండోచ్చచండాయై నమః" తర్వాత అష్టదళములందు తూర్పున మొదలుపెట్టి "ఓం వార్తాళ్యై నమః ఓం వారాహ్యై నమః ఓం వారాహ్యా ముఖ్యై నమః ఓం అంధిన్యై నమః ఓం రుంధిన్యై నమః ఓం జంభిన్యై నమః ఓం మోహిన్యై నమః ఓం స్తంభిన్యై నమః అని పూజించాలి.

తర్వాతశతదళ పద్మమున ప్రతి మూడు దళములందు ఒక్కొక్క దేవత చొప్పున "వీరభద్రాది 11 దేవతలను, ధాత్రాది 12 దేవతలను, ధారాది 8 దేవతలను, నాసత్య-దస్ర అను 2 మొత్తము 33 దేవతలను, 100వ

దళమున" జంభినీ స్తంభినీ భ్యాం నమః" అను మంత్రముతో జింభినీ-స్తంభినీ దేవతలను పూజించాలి.

తర్వాత "క్రోం వారాహ్యై నమః" అను మంత్రముతో సహస్రదళములందును (1000సార్లు) వారాహీదేవిని పూజించాలి. తర్వాత భూపురము నందలి నాలుగు ద్వారములందును "ఓం వం వటుకాయనమః। గం గణపతయే నమః" అని పూజిం చాలి. తర్వాత 45వశ్లోక వాఖ్యానములో చెప్పబడినట్లు భూపురమునకు బయట వారివారి దిశలందు ఇంద్రాది దిక్పాలకులను, వారి వజ్రాది ఆయుధములను పూజిం చాలి.

ఈవిధివిధానముగా ఆవరణ పూజచేసి తర్వాత వటుకాదులకు బలిని (నైవేద్యమును) సమర్పించాలి. అట్లు పూజచేసిన తర్వాత వటుకాదులకు బలి మంత్రములతో, బలిద్రవ్యములను సమర్పించాలి.

వటుకాదులకు బలిదాన మంత్రము :-

"ఏహ్యేహి దేవీపుత్ర వటుక నాథ కపిల జటాభార భాసుర త్రినేత్ర జ్వాలాముఖ సర్వవిఘ్నాన్నాశయ నాశయ సర్వోపచార సహితం బలిం గృహ్ణాగృహ్ణా స్వాహా"

క్షేత్రపాల బలిమంత్రము :-

"క్షాం క్షీం క్షూం క్షైం క్షః హుంస్థాన క్షేత్ర పాలేశ సర్వ కామం పూరయ స్వాహా"

యోగినీ బలి మంత్రము :-

"ఊర్ధ్వ బ్రహ్మాణ్డతో వా దివిగగనతలే భూతలే నిష్కలేవా, పాతాళే వాతాలే వా సలిల పవనయోర్యత్ర కుత్ర స్థితావా। క్షేత్రే పీఠోపపీఠాదిషు చ కృతపదా ధూపదీపాదికేన, ప్రీతా దేవ్యాః సదానః శుభబలివిధినా పాంతు వీరేన్ద్ర వన్ద్యాః" యాం యోగినీభ్యః స్వాహా"

గణేశబలి మంత్రము :-

"గాం గీంగూం గం గణపతయే వరవరద సర్వజనం మే వశమానయ సర్వోపచార సహితం బలిం గృహ్వా గృహ్వా స్వాహా"

బలిముద్రలు :-

ఈవిధముగా వటుకాదులకు వారివారి బలిమంత్రములను సమర్పించుచు వారివారి ముద్రలను ప్రదర్శించాలి.

1. వటుకబలిసమయము తర్జనీ, అంగుష్ఠములను దగ్గరగా చేర్చి ప్రదర్శించాలి. 2. క్షేత్రపాలబలి సమయమున ఎడమచేతి అంగుష్ఠము, అనామికలను చేర్చి చూపాలి. 3. గణపతి బలిసమయమున మధ్యమవ్రేలిని కొంచము వక్రము (వంకర)గా చేసి చూపాలి. యోగినీల బలి సమయమున అనామిక మధ్యమ, అంగుష్ఠములను దగ్గరగా చేర్చి ప్రదర్శించాలి.

ఈ విధముగా వార్తాళీదేవిని పూజించి, స్తుతి, నమస్కారములను చేసి, విసర్జింపబడిన దేవిని తన హృదయమున స్థాపించుకోవాలి. (ఆ దేవతను హృదయము నిలుపుకొనినట్లు భావించాలి.) తర్వాత మంత్రసిద్ధిని పొందిన సాధకుడు ఈశ్వరునిచే చెప్పబడిన విధముగా కామ్య ప్రయోగములను చేయవచ్చును.

కామ్య ప్రయోగములు :-

1. అభీష్ట సిద్ధికొరకు :- 'పసుపు చందనము, లక్క అగరు, గుగ్గిలము, వివిధ మాంసములతో హోమము చేయాలి.

2. స్తంభన ప్రయోగము :- నందు పసుపు కొమ్ముల మాలతో జపము చేయాలి. శుభకారములకు (శాంతిక పౌష్టిక ప్రయోగములకు) స్ఫటికమాల, తామర విత్తులమాల, లేదా రుద్రాక్ష మాలతో జపము చేయాలి.

3. కామపూర్తికి :- (కోరిక నెరవేరుటకు) బంగారుపాత్ర (వెండి, రాగివి పరవాలేదు) లోనికి మద్యము (సారాయి) బంధూక పుష్పములు, తిలలువేసి, దానితో వారాహీ దేవికి తర్పణములీయాలి.

4. స్తంభనమునకు :- తమాలపుష్పములు (తమలపాకు తీగలకు పూచిన పువ్వులు)తో 400 సంఖ్యలో హోమము చేయాలి.

5. లాజలు :- (పేలాలు) చూర్ణము(పొడిచేసినది) తిలలు (నువ్వులు) గాడిద, మేకల రక్తముతో అందముగా ఉండచేయాలి. తర్వాత విధి విధానముగా పూజ తర్పణము చేయాలి. ఆ పిండము (ఉండ) ను శత్రువు ఇంటిచుట్టూ నివేదించి (పట్టుకొని ఇంటిచుట్టూ త్రిప్పి) ఆవుండను హోమకుండమునందుంచి 21 రాత్రులు రక్తమిశ్రిత లాజలతో (పేలాలతో) పదివేలు ఆహుతుల నీయాలి. అట్లు చేసినచో యెగినీ గణము శత్రుసమూహమును భుజిస్తుంది. (చంపును.)

శకట యంత్రము :-

'మధ్యలో ఓం, సాధ్య నామములనువ్రాసి దానిచుట్టూ భూబీజము "గ్లౌం" తో వృత్తముగా (వృత్తాకారముగా గ్లౌం అనే అక్షరాన్ని ఎన్నిపడతాయో అన్ని) వ్రాయాలి. అట్లే ఆ 'గ్లౌం' బీజపరిధికి పైన 'ఉ'కారమును పరిధిగా (వృత్తముగా) వ్రాయాలి. దానికి పైన అష్టవజ్ర సహిత భూపురమును వ్రాయాలి. ఆ అష్ట వజ్రములందు ముందు ఓంకారమును తర్వాత ఉచ్చాటనము చేయదలచిన దాని నామము లేక సాధ్య నామమును వ్రాసి, తర్వాత ఉచ్చాటనకైతే "ఉచ్చాటయ" అని, స్తంభనముకైతే "స్తంభయ" అని, విద్వేషనమునకైతే "విద్వేషయ" అని ఇలాయేమి చేయదలచితిమో ఆ మాటను వ్రాయాలి. (ఉదా:- రామునికి ఉచ్చానచేయదలచిన "ఓం రామం ఉచ్చాటయ" "ఓం రామం స్తంభయ" అనే విధంగా వ్రాయాలి.)

తర్వాత భూపురమునకు బయట చుట్టూ మొదటివరుసగా "గ్లౌం" బీజమును, దానికి బయట రెండవవరుసగా "ఓం ఐం గ్లౌం ఐం నమోభగవతి వార్తాళి వారాహి వారాహముఖి ఐం గ్లౌం ఐం అంధే అంధినీ నమో రుందేరుంధినీ నమో జంభే జంభినీ నమో మోహే మోహినీ నమః స్తంభే స్తంభిని నమో ఐం గ్లౌం ఐం సర్వదుష్ట ప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్ చిత్త చక్షుర్ముఖ గతి జిహ్వా స్తంభం కురుకురు శీఘ్రం వశ్యం కురుకురు ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః ఠః హుం ఫట్ స్వాహా" అను మూల మంత్రమును, దానికి బయట చుట్టూ మరొక వరుసగా "క్రోం" బీజమును, దానికి బయట చుట్టూ మరొక వరుసగా 'ఏ' బీజమును వ్రాయాలి. ఇంతటితో యంత్రమును లిఖించుట పూర్తియగును.

ఈ యంత్రమును కుమ్మరిచేసిన కొత్తకుండలో వ్రాసి నల్లనిపూలతో పూజచేసి దానిని శత్రువు నూరుసంవత్సరముల నుండి శతృత్వమును వహించియున్నా సరే అతడు ఉచ్చాటనము నొందును (ఆ ఇల్లు వదలిపోవును.)

వాద్యముపైన ఈ యంత్రమును వ్రాసి యుద్ధమున ఈ వాయిద్యమును మ్రోగించిన ఆ శబ్దమును వినిన శత్రువు పారిపోవును.

పాషాణము (రాతిబండ) పై ఈ యంత్రమును వ్రాసి విధి విధానముగా పూజచేసి, ఆయంత్రమును అధోముఖముగా నుండునట్లుగాచేసి, ఎర్రని పువ్వులను వేయాలి. అట్లుచేసినచో శత్రువుయొక్క

మాట స్తంభించును. (శత్రువు మాట్లాడలేదు) యంత్రముప్రాయబడిన ఆ రాతిని అగ్నియందు వేసిన ఆ శత్రువునకు తాపము లేదా జ్వరము కలుగును. దానిని జలమునందు పడవేసిన ఆ యంత్రము దోషదాయకము.

సాధ్య వ్యక్తి యొక్క జన్మనక్షత్రముననుసరించి అందుకు సంబంధించిన వృక్షముయొక్క కర్రలోపల ఈ యంత్రమునుంచినచో ఆ శత్రువునకు దుఃఖము నిచ్చును.

విశేషమేమిటంటే ఈ యంత్ర సిద్ధితో మనుష్యులు తమ తమ అభీష్టముల నన్నింటిని సిద్ధింపజేసికొనవచ్చును.

"గౌతమసగోత్రీకుడు, పలుగ్రంథములకు వ్యాఖ్యాత యగు పేరి భాస్కరరాయ శర్మచే 'భాస్కరీయము' అను పేర శ్రీ మంత్ర మహోదధికి వ్రాయబడుచున్న తెలుగు వ్యాఖ్యానమునందు 'బకళాది మంత్రకథనము' అనుదశమ తరంగము పూర్తియైనది.

మహావరాహ మంత్రము

అస్యశ్రీ మహావరాహమంత్రస్య భార్గవఋషిః అనుష్టుప్ ఛందః వరాహో దేవతా-మూలమంత్రముతో అంగన్యాసాదులు ఆచరించాలి.

మూలమంత్రం : ఓం నమోభగవతే వరాహరూపాయ భూర్భువస్స్వ రాధిపతయే భూపతిత్వం మే దేహి దాపయస్వాహా ।

ధ్యానశ్లోకం :

జాన్వోరాపదముద్యత్ కనకమివ హిమప్రఖ్యమాజాను నాభేః
కంఠాదానాభి వహ్నిప్రభమథ శిరసశ్చాగలం నీలవర్ణమ్ ।
మౌలేః వ్యోమాభిమాకం కరలసదరి శంఖాసిఖేటం గదా శ-
-క్త్యా జ్యేష్ఠా భీతిహస్తం ప్రణమత వసుధోల్లాసి దంష్ట్రం వరాహమ్॥

పీఠార్చనలో అష్టపత్రము లిఖించి సహస్రసూర్య సన్నిభుడైన వరాహ మూర్తిని ధ్యానించాలి. నాలుగు దిశలయందు నాలుగు అంగములను నాలుగు విదిశలయందు, చక్ర, శంఖ, కృపాణ, ఖేటకములను, గదా, శక్తి, వర, అభయహస్తములను ధ్యానించాలి. అష్టదిక్పాలకులనూ అర్చించాలి. ఒక లక్ష మూలమంత్రం జపించి, పురశ్చరణ చేయాలి. వరాహ మూర్తిని సర్వదేవతాస్వరూపునిగా వర్ణించు మరొకధ్యాన శ్లోకమిది.

2. దంష్ట్రాయాంవసుధా సశైలనగరార్యాపగా హుంకృతా
వాగీశీశ్వసితే-నిలో రవివధూబాహ్వోశ్చ దక్షాన్వయోః
కుక్షౌస్యూర్వసవో దిశః శృతిపథే దస్రౌదృశోః పాదయోః
పద్మోత్థో హృదయేహరిః పృథగమీ పూజ్యాముఖే శంకరః॥

మంగళవారమునాడు సూర్యోదయకాలమందు మట్టిని సమంత్రకంగా గ్రహించి వరాహమూర్తిని చేయాలి. దానిని అర్చించాలి. మరొక మృణ్మయవరాహమూర్తిని చేసి పాలలోఉంచి సంస్కరించబడిన మంత్ర పూత అగ్నిలో పచనము చేయాలి. పిమ్మట దానిని కూడా అర్చించి దానిని హవిస్సుతో కలిపి, ఆజ్యంతో 108సార్లు హోమంచేసినచో, భూసంబంధమైన కష్ట ములు, వివాదములు, నష్టములు తొలగిపోవును. ఈ విధముగా 7 మంగళ వారములాచరించాలి.

నృపతరు సమిధులతో పదివేలు హోమంచేసినచో గృహస్థ జీవనములో ఆర్థికమైన ఒడుదుడుకులు తొలగి, భూలాభము కలుగును. ఒక సం॥ కాలము ఇట్లు హోమము చేసినచో ధనధాన్యములు, స్వర్ణలాభము కలుగును.

మరొక వరాహ మంత్రము కలదు-

దీనికి ఋషి దేవతలు పూర్వోక్తమువలెనే, ఛందస్సు, గాయత్రి, ఓం బీజం, హంశక్తిః మూలమంత్రముతోనే షడ్దీర్ఘయుక్తములు అంగన్యాస, కరన్యాసములు ఆచరించాలి. ఈ మంత్రముతో కూడా కొన్ని ప్రయోగ ములు వ్రాయబడినవి. ధ్యాన శ్లోకము పూర్వమువలెనే చేయవలెను.

వారాహి, తిరస్కరణి, ప్రత్యంగిర, వార్తాళి బృహద్వారాహి వాని న్యాసాలు, జపాలు, హోమాలు, దానాలు నిర్వహిస్తే సాధకుడు ఘనవిజయముల నొందును.

స్వంతముగా ఈ మంత్రానుష్ఠానములను చేయకూడదు. సమర్థుడైన గురువు ద్వారా ఉపదేశములనొంది, గురుమార్గంలో జపానుష్ఠానాలు చేయాలి. ప్రత్యంగిర వారాహీ పారాయణ, మహావిద్య పారాయణలు "మహాపాదుక"ను స్వీకరించిన వారు గాని, పూర్ణదీక్షాపరులు గాని చేయాలి. ఇతరులాచరించినచో అనిష్టములు కల్గును.

భయభక్తులతో సేవించి పానకము, బెల్లము నివేదించినచో సకల కోరికలు సిద్ధించును. ఈ అనుష్ఠానములను చేయువారు మనోచాంచల్యము లేకుండా మనో ధైర్యమునలవర్చుకొనవలెను.

వారాహీ మంత్రాలు

వార్తాళి

ధ్యానం :

శ్లో॥ చన్ద్రార్ధచూడాం విమలాం భుజాభ్యాం శూలాంకుశై
శ్యామముఖీం వహంతీమ్ ।
సూర్యాగ్ని చన్ద్రీకృత దృష్టిపాతాం ధ్యాయే హృదబ్జే
సతతం వరాహీమ్ ॥

మంత్రం :

"ఓం ఐం గ్లౌం లం ఐం నమో భగవతీ వార్తాళీం వారాహీ దేవతే వరాహముఖీ ఐం గ్లౌం ఠః ఠః స్వాహా ॥"

(ఈ మంత్రాన్ని నిత్యం అర్ధరాత్రి 108 సార్లు జపించాలి. తలగడవద్ద జలకలశం పైన దీపాన్ని పెట్టాలి. స్వప్నంలో దేవి దర్శనమిచ్చి గుప్తవార్తలను చెపుతుంది).

బృహద్వారాహీ

వినియోగః :

అస్యశ్రీ బృహద్వారాహీ మహామంత్రస్య బ్రహ్మ ఋషిః । గాయత్రీఛందః । శ్రీ బృహద్వారాహీ దేవతా । గ్లౌం బీజం । ఐం శక్తిః । ఠః ఠః ఠః ఠః కీలకం । జపే వినియోగః ॥

కరన్యాసః

ఐం గ్లౌం ఐం ఓం నమో భగవతి వార్తాళి వార్తాళి – అంగుష్ఠాభ్యాం నమః

వారాహి–వారాహి	–	తర్జనీభ్యాం నమః
వరాహముఖి–వరాహముఖి	–	మధ్యమాభ్యాం నమః
అంధే అంధిని నమః	–	అనామికాభ్యాం నమః
రుంధే రుంధిని నమః	–	కనిష్ఠికాభ్యాం నమః
జంభే జంభిని నమః	–	కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః

ఐం గ్లౌం ఐం ఓం నమో భగవతి వార్తాళి వార్తాళి – హృదయాయ నమః

వారాహి–వారాహి	–	శిరసే స్వాహా

వరాహాముఖి-వరాహాముఖి - శిఖాయై వషట్
అంధే అంధిని నమః - కవచాయ హుం
రుంధే రుంధిని నమః - నేత్రత్రయాయ వౌషట్
జంభే జంభిని నమః - అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ రక్తాంబుజే ప్రేతవరాసనస్థామర్ధోరుకామార్ఘటికాసనస్థాం
దంష్ట్రోల్లసత్పోత్రి ముఖారవిందాం కోటీర సంఛిన్న హిమాంశురేఖాం
హలం కపాలం దధతీం కరాభ్యాం వామేతరాభ్యాం ముసలేష్టదౌచ
రక్తాంబరాం రక్తపటోత్తరీయాం ప్రవాళ కర్ణాభరణాం త్రినేత్రాం
శ్యామాం సమస్తాభరణ స్రగాఢ్యాం వారాహి సంజ్ఞాం ప్రణతోస్మి నిత్యమ్॥

మంత్రం :

"ఐం గ్లౌం ఐం ఓం నమో భగవతీ వార్తాళి-వార్తాళి, వారాహి-వారాహి, వరాహముఖి-వరాహముఖి, ఐం గ్లౌం ఐం అంధే అంధిని నమః । రుంధే రుంధిని నమః । జంభే జంభిని నమః । మోహే మోహిని నమః । స్తంభే స్తంభిని నమః । ఐం గ్లౌం ఐం సర్వదుష్టప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్చిత్త చక్షుర్ముఖ గతి జిహ్వా స్తంభనం కురు-కురు, శీఘ్రం వశ్యం కురు-కురు, ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః ఠః హుం ఫట్ స్వాహా ॥"

లఘు వారాహీ

వినియోగః :

అస్యశ్రీ లఘువారాహీ మహామంత్రస్య నారదఋషిః । పంక్తిశ్ఛందః । శ్రీ లఘువారాహీ దేవతా । ఌ బీజం । నమః శక్తిః । వారాహీ కీలకం । జపే వినియోగః ॥

కరన్యాసః

ఌం - అంగుష్ఠాభ్యాం నమః
వారాహి - తర్జనీభ్యాం నమః
ఌం - మధ్యమాభ్యాం నమః
ఉన్మత్తభైరవి - అనామికాభ్యాం నమః
పాదుకాభ్యాం - కనిష్ఠికాభ్యాం నమః
నమః - కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః

ఌ్లం - హృదయాయ నమః
వారాహి - శిరసే స్వాహా
ఌ్లం - శిఖాయై వషట్
ఉన్మత్తభైరవి - కవచాయ హుం
పాదుకాభ్యాం - నేత్రత్రయాయ వౌషట్
నమః - అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ మహార్ణవే నిపతితా ముద్ధరంతాం వసుంధరాం ।
మహాదంష్ట్రాం మహాకాయాం నమామ్యున్మత్తభైరవీమ్ ॥

మంత్రం :

"ఌ్లం వారాహి ఌ్లం ఉన్మత్తభైరవీ పాదుకాభ్యాం నమః"

స్వప్నవారాహీ

వినియోగః :

అస్యశ్రీ స్వప్నవారాహీ మహామంత్రస్య ఈశ్వరఋషిః । జగతీఛందః । శ్రీ స్వప్నవారాహీ దేవతా। ఓం బీజం। హ్రీం శక్తిః। ఠః ఠః కీలకం। జపే వినియోగః॥

కరన్యాసః

ఓం హ్రీం - అంగుష్ఠాభ్యాం నమః
నమో వారాహి - తర్జనీభ్యాం నమః
ఘోరే - మధ్యమాభ్యాం నమః
స్వప్నం - అనామికాభ్యాం నమః
ఠః ఠః - కనిష్ఠికాభ్యాం నమః
స్వాహా - కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః

ఓం హ్రీం - హృదయాయ నమః
నమో వారాహీ - శిరసే స్వాహా
ఘోరే - శిఖాయై వషట్
స్వప్నం - కవచాయ హుం

ఠః ఠః - నేత్రత్రయాయ వౌషట్

స్వాహా - అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ ధ్యాయేద్దేవీం ఘనశ్యామాం త్రినేత్రామున్నతస్తనీం
కాలాస్యామీ చంద్రఫాలాం చ దంష్ట్రోద్ధృత వసుంధరామ్ ॥
ఖడ్గాంకుశౌ దక్షిణయోర్వామయోశ్చర్మపాశకౌ ।
అశ్వారూఢాం చ వారాహీం నానాలంకార భూషితామ్ ॥

మంత్రం :

"ఓం హ్రీం నమో వారాహి ఘోరే స్వప్నం ఠః ఠః స్వాహా"

ధూమ్రవారాహీ

వినియోగః :

అస్యశ్రీ ధూమ్రవారాహీ మహామంత్రస్య కాలమృత్యుఋషిః । బృహతీ ఛందః । శత్రుమారణరూపిణీ ధూమ్రవారాహీ దేవతా । ధూం బీజం। హుం శక్తిః। ఓం కీలకం । జపే వినియోగః ॥

కరన్యాసః

ఓం ధూం ధూం మృత్యుధూమే - అంగుష్ఠాభ్యాం నమః

ధూం ధూం కాలధూమే - తర్జనీభ్యాం నమః

ధూం ధూం - మధ్యమాభ్యాం నమః

ధూమ్రవారాహి - అనామికాభ్యాం నమః

హుం ఫట్ - కనిష్ఠికాభ్యాం నమః

స్వాహా - కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః

ఓం ధూం ధూం మృత్యుధూమే - హృదయాయ నమః

ధూం ధూం కాలధూమే - శిరసే స్వాహా

ధూం ధూం - శిఖాయై వషట్

ధూమ్రవారాహి - కవచాయ హుం

హుం ఫట్ - నేత్రత్రయాయ వౌషట్

స్వాహా - అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ నమస్తే ధూమ్రవారాహి వైరిప్రాణాపహారిణి ।
గోకంఠమివ శార్దూలో గజకంఠం యథాహరిః ॥
పిబ రక్తం చ దేవేశి ఆశలమాంసం చ భక్షయ ।
పశూన్ దదామి తే శత్రూన్వందే త్వాం శత్రురూపిణి ॥

మంత్రం :

"ఓం ధూం ధూం మృత్యుధూమే ధూం ధూం కాలధూమే ధూం ధూం ధూమ్రవారాహీ హుం ఫట్ స్వాహా ॥"

కిరాతవారాహి

వినియోగః :

అస్యశ్రీ కిరాతవారాహీ మహామంత్రస్య కాలాగ్నిరుద్రఋషిః । బృహతీ ఛందః । శ్రీ కిరాతవారాహీ దేవతా । ఖేం ఖేం ఖం బీజం । ఘ్రు సౌః శక్తిః । రం రం కీలకం । జపే వినియోగః ॥

కరన్యాసః

ఓం ఖేం ఖేం ఖం ఘ్రు సీం అఘోరమృత్యురూపే- అంగుష్ఠాభ్యాం నమః
ఖేం ఖేం ఖం ఘ్రు సూం కాలమృత్యురూపే - తర్జనీభ్యాం నమః
ఖేం ఖేం ఖం ఘ్రు సౌః రం రం కిరాతవారాహి హుం ఫట్ స్వాహా
- మధ్యమాభ్యాం నమః
ఓం ఖేం ఖేం ఖం ఘ్రు సీం అఘోరమృత్యురూపే- అనామికాభ్యాం నమః
ఖేం ఖేం ఖం ఘ్రు సూం కాలమృత్యురూపే - కనిష్ఠికాభ్యాం నమః
ఖేం ఖేం ఖం ఘ్రు సౌః రం రం కిరాతవారాహి హుం ఫట్ స్వాహా
- కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః

ఓం ఖేం ఖేం ఖం ఘ్రు సీం అఘోరమృత్యురూపే - హృదయాయ నమః
ఖేం ఖేం ఖం ఘ్రు సూం కాలమృత్యురూపే - శిరసే స్వాహా
ఖేం ఖేం ఖం ఘ్రు సౌః రం రం కిరాతవారాహి హుం ఫట్ స్వాహా - శిఖాయై వషట్
ఓం ఖేం ఖేం ఖం ఘ్రు సీం అఘోరమృత్యురూపే - కవచాయ హుం
ఖేం ఖేం ఖం ఘ్రు సూం కాలమృత్యురూపే - నేత్రత్రయాయ వౌషట్

ఖేం ఖేం ఖం ఘ్రు సౌః రం రం కిరాతవారాహి హుం ఫట్ స్వాహా - అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ ఘోణీ ఘర్ఘర నిస్వనాంచితముఖాం కౌటిల్య చింతాంపరాం
ఉగ్రాం కాలిమకాలమేఘపటలచ్ఛన్నోరు తేజస్వినీం ।
క్రూరాం దీర్ఘవినీల రోమపటలామభ్రాయతామీశ్వరీం
ధ్యాయేత్క్రోడముఖీం త్రిలోకజననీముగ్రాసి దండాన్వితామ్ ॥
ఉగ్రరూపధరాం దేవీం వైరిమారణ తత్పరాం ।
శత్రుపత్నీ కంఠసూత్ర ఛేద క్షురికరూపిణీం ॥
దేవీం జగత్త్రయే క్షోభకారక క్రోధసంయుతాం ।
అతిక్రూరాం దీర్ఘదంష్ట్రాం వారాహీం చింతయేత్పరామ్ ॥

మంత్రం :

"ఓం ఖేం ఖేం ఖం ఘ్రుసీం అఘోరమృత్యురూపే ఖేం ఖేం ఖం ఘ్రుసూం కాలమృత్యురూపే ఖేం ఖేం ఖం ఘ్రుసౌః రం రం కిరాతవారాహి హుం ఫట్ స్వాహా॥"

కిరాతవారాహీ స్తోత్రమ్

అస్య శ్రీ కిరాతవారాహీ స్తోత్రమంత్రస్య కిరాతవారాహి ఋషిః - అనుష్టుప్ ఛందః, శత్రునివారిణీ వారాహీ దేవతా, తదనుగ్రహేణ సర్వోపద్రవ శాంత్యర్థే జపే వినియోగః ॥

1. ఉగ్రరూపాం మహాదేవీం - శత్రుమారణ తత్పరాం ।
క్రూరాం కిరాతవారాహీం - వందేహం కార్యసిద్ధయే ॥
2. స్వాపహీనాం మదాలస్యాం - తాం మత్తాం మదతామసీం ।
దంష్ట్రాకరాలవదనాం - వికృతాస్యాం మహాబలామ్ ॥
3. ఉగ్రకేశీ ముగ్రకరాం - సోమసూర్యాగ్నిలోచనాం ।
లోచనాగ్ని స్ఫులింగాభిర్ - భస్మీకృత జగత్త్రయీమ్ ॥
4. జగత్త్రయం క్షోభయంతం - భక్షయంతీం ముహుర్ముహుః ।
ఖడ్గం చ ముసలం చైవ - హలం శోణితపాత్రకమ్ ॥
5. దధతీం చ చతుర్హస్తాం - సర్వాభరణ భూషితాం ।
గుంజమాలాం - శంఖమాలాం - నానారత్నైర్విరాటకైః ॥

6. హారనూపురకేయూర - కటకై రూపశోభితాం ।
వైరిపత్నీ కంఠసూత్ర చ్ఛేదినీం క్రూరరూపిణీమ్ ॥
7. క్రోధోద్ధతాం ప్రజాహంతృ - క్షురికేఽవస్థితాం సదా ।
దేవతార్ధోరుయుగళాం - రిపుసంహార తాండవామ్ ॥
8. రుద్రశక్తిం సదోద్యుక్తాం - ఈశ్వరీం పరదేవతాం ।
విభజ్య కంఠనేత్రాభ్యాం - పిబంతీ మసృజం రిపోః ॥
9. గోకంఠే మదశార్దూలో - గజకంఠే హరిర్యథా ।
కుపితాయాం చ వారాహ్యాం - పతంతీం నాశయద్రిపూన్ ॥
10. సర్వే సముద్రాః శుష్యంతి - కంపంతే సర్వదేవతాః ।
విధి విష్ణు శివేంద్రాద్యా - మృత్యుభీతాః పలాయితాః ॥
11. ఏవం జగత్త్రయ క్షోభ - కారక క్రోధసంయుతాం ।
సాధకస్య పురః స్థిత్వా - ప్రద్రవంతీం ముహుర్ముహుః ॥
12. లేలిహానాం బృహజ్జిహ్వాం - రక్తపానవినోదినీం ।
త్వగసృఙ్మాంసమేదోస్థి - మజ్జాశుక్రాణి సర్వదా ॥
13. భక్షయంతీం భక్తశత్రూన్ - రిపూణాం ప్రాణహారిణీమ్ ।
ఏవంవిధాం మహాదేవీం - ధ్యాయేఽహం కార్యసిద్ధయే ॥
14. శత్రునాశనరూపాణి - కర్మాణి కురు పంచమి!
మమశత్రూన్ భక్షయాఽఽశు - ఘాతయాఽసాధకిన్రిపూన్ ॥
15. సర్వశత్రువినాశార్థం - త్వామేవ శరణం గతః ।
తస్మాదవశ్యం వారాహి - శత్రూణాం కురు నాశనమ్ ॥
16. యథా నశ్యంతి రిపవ - స్తథా విద్వేషణం కురు ।
యస్మిన్కాలే రిపుం తుభ్యం - అహం వక్ష్యామి తత్త్వతః ॥
17. మాం దృష్ట్వా యే జనా నిత్యం - విద్విషంతి హసంతి చ ।
దూషయంతి చ నిందంతి - వారాహి తాంశ్చ మారయ ॥
18. హంతు తే ముసలః శత్రూన్ - అశనేః పతనా దివ ।
శత్రుగ్రామాన్ గృహాన్ దేశాన్ - రాష్ట్రాన్ప్రవిశ్య సర్వశః ॥
19. ఉచ్చాటయ చ వారాహి - కాకవద్భ్రమయాఽఽశుతాన్ ।
అముకాముకసంజ్ఞానాం - శత్రూణాం చ పరస్పరమ్ ॥
20. ఉచ్చాటనం మహాదేవి - కురు తన్మే ప్రయోజనమ్ ।

వశ్యం కురు జనానాం చ - భూపతే ర్భువతీ మమ ॥
21. దారిద్ర్యం మే హన హన - శత్రూ న్సంహర సంహర ।
ఉపద్రవేభ్యో మాం రక్ష - వారాహీ! భక్తవత్సలే!
22. ఏతత్కిరాతవారాహ్యాః - స్తోత్రమాపన్నివారాణం ।
మారకం సర్వశత్రూణాం - సర్వాభీష్టఫలప్రదమ్ ॥
23. త్రిసంధ్యం పఠతే యస్తు - స్తోత్రోక్త ఫలమశ్నుతే ।
ముసలేనాఽథ శత్రూంశ్చ - మారయంతీం స్మరంతి యే ॥
24. తార్క్ష్యారూఢాం సువర్ణాభాం - జపేత్తేషాం న సంశయః ।
అచిరా ద్దుస్తరం సాధ్యం - హస్తేనాఽఽకృష్య దీయతే ॥
25. ఏవం ధ్యాయే జ్జపేద్దేవీ - మాకర్షణఫలం లభేత్ ।
అశ్వారూఢాం రక్తవర్ణాం - రక్తవస్త్రాద్యలంకృతామ్ ॥
26. ఏవం ధ్యాయేజ్జపేద్దేవీం । జనవశ్యమవాప్నుయాత్ ।
దంష్ట్రాధృతభుజాం నిత్యం - ప్రాణవాయుం ప్రయచ్ఛతి ॥
27. దూర్వాభాం సంస్మరే ద్దేవీం - భూలాభం యాతి బుద్ధిమాన్ ।
సకలేష్టార్థదా దేవీ - సాధక స్తత్ర దుర్లభః ॥

ఇతి కిరాతవారాహీ స్తోత్రం సమాప్తమ్

దుర్గాసోత్ర జపము

అస్య శ్రీ దుర్గాసోత్ర మహామంత్రస్య బదరీనారాయణ 'ఋషిః' (శిరసి), అనుష్టుప్ఛందః (ముఖే), శ్రీ దుర్గాఖ్యా యోగదేవీ దేవతా (హృది), ఓం నమశ్చండికాయై ఓం నమశ్చండికాయై ఓం నమశ్చండికాయై ॥ ఓం హ్రీం దుర్గాయై నమః

1. నమస్తే సిద్ధసేనాని ఆర్యే మందరవాసిని ।
కుమారి కాళి కాపాలి కపిలే కృష్ణపింగళే ॥
2. భద్రకాళి నమస్తుభ్యం మహాకాళి నమోఽస్తుతే ।
చండి చండే నమస్తుభ్యం తారిణి వరవర్ణిని ॥
3. కాత్యాయని మహాభాగే కరాళి విజయే జయే ।
శిఖిపింఛధ్వజధరే నానాభరణభూషితే ॥
4. అట్టశూలప్రహరణే ఖడ్గఖేటకధారిణి ।
గోపేంద్రస్యానుజే జ్యేష్ఠే నందగోపకులోద్భవే ॥
5. మహిషాసృక్ప్రియే నిత్యం కౌశికి పీతవాసిని ।

అట్టహాసే కోకముఖే నమస్తేఽస్తు రణప్రియే ॥
6. ఉమే శాకంభరీ శ్వేతే కృష్ణే కైటభనాశిని ।
హిరణ్యాక్ష విరూపాక్షి సుధూమ్రాక్షి నమోఽస్తుతే ॥
7. వేదశ్రుతి మహాపుణ్యే బ్రహ్మణ్యే జాతవేదసి ।
జంబూకటకచైత్యేషు నిత్యం సన్నిహితాలయే ॥
8. త్వం బ్రహ్మవిద్యా విద్యానాం మహానిద్రా చ దేహినాం ।
స్కందమాత ర్భగవతి దుర్గే కాంతారవాసిని ॥
9. స్వాహాకారః స్వధా చైవ కళా కాష్ఠా సరస్వతి ।
సావిత్రీ వేదమాతా చ తథా వేదాంత ఉచ్యతే ॥
10. కాంతారభయదుర్గేషు భక్తానాఞ్చాలయేషు చ ।
నిత్యం వససి పాతాళే యుద్ధే జయసి దానవాన్ ॥
11. త్వం జంభనీ మోహినీ చ మాయా హ్రీః శ్రీ స్తథైవ చ ।
సంధ్యా ప్రభావతీ చైవ సావిత్రీ జననీ తథా ॥
12. తుష్టిః పుష్టి ర్ధృతిర్దీప్తి శ్చంద్రాదిత్య వివర్ధినీ ।
భూతిర్భూతిమతాం సంఖ్యే వీక్ష్యసే సిద్ధచారణైః ॥
13. స్తుతాఽసి త్వం మహాదేవి విశుద్ధేనాంతరాత్మనా ।
జయో భవతు మే నిత్యం త్వత్ప్రసాదాద్రణాజిరే ॥

అనేన మయాకృతేన దుర్గాస్తోత్ర మహామంత్రజపేన శ్రీ దుర్గా పరాశక్తి ఆరోగ్యదేవీ మయి సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు ॥

శ్రీ వారాహీ స్తవము

శ్లో॥ ఐంకారద్వయమధ్యసంస్థిత లసద్భూబీజవర్ణాత్మికాం
దుష్టారాతిజనాక్షి వక్త్రకరపత్సంభినీం జృంభిణీమ్ ।
లోకాన్ మోహయతీం దృశా చ మహసాదంష్ట్రాకరాళాకృతిం
వార్తాళీం ప్రణతోస్మి సంతతమహం ఘోణింరథోపస్థితామ్ ॥

తాత్పర్యము : శ్రీ సచ్చిదానందనాథ దీక్షానామాంచితులు బ్ర.శ్రీ. పుండరీక శర్మగారు రచించిన షోడశ శ్లోకాత్మకమగు ఈ స్తవరాజము శ్రీవిద్యా సంప్రదాయ ములో శ్రీ రాజరాజేశ్వరీ పరాంబ తరువాత అంతటి ప్రాధాన్యమున్న మంత్రిణి దండినులలో శ్రీ పరమేశ్వరికి దండనాయికయైన శ్రీ వారాహిని కీర్తించునది. ఆయా వారాహీ భేదములకు సంబంధించిన

ధ్యానము, మంత్రస్వరూపము వరుసగా రెండేసి శ్లోకములలో ప్రస్తావింపబడినవి.

మంగళాచరణాత్మకమగు శ్రీకారముతో ప్రారంభమగుచున్న ప్రథమ శ్లోకము ప్రధానభేదమగు శ్రీవారాహి (బృహద్వారాహి) ధ్యానరూపమైనది.

1. శ్రీకిరి రథమధ్యస్థాం పోత్రిముఖీం చిద్ఘనైకసద్రూపామ్ ।
హలముసలాయుధహస్తాం నౌమి శ్రీ దండనాయికామంబామ్ ॥

తాత్పర్యము : శ్రీ వరాహచక్రమను రథమునధిష్ఠించినదియు, వరాహ ముఖము కలిగి చిద్ఘనయు సద్రూపయు హల, ముసలములను ఆయుధములను రెండు చేతులలో ధరించినదియు శ్రీ పరమేశ్వరియొక్క దండనాయికయునగు శ్రీ వారాహికి నమస్కరింతును.

మంత్రం: ఓం ఐం గ్లీం లం ఐం నమో భగవతి వార్తాళీం వారాహీ దేవతే వరాహముఖీ ఐం గ్లీం ఠః ఠః స్వాహా ॥

వ్యాఖ్యానము: శ్రీకిరి రథమధ్యస్థాం : శ్రీవిద్యా సంప్రదాయములో ఆయా దేవతల భేదములకు సంబంధించిన యంత్రరాజాలే వారివారి రథరూపములు. నవావరణాత్మకమైన శ్రీచక్రమే శ్రీ రాజరాజేశ్వరి యధివసించు రథము. మంత్రిణి సప్తావరణాత్మకమగు గేయచక్రము నధిరోహించును. పంచావరణాత్మకమైన కిరిచక్రము దండినీదేవి యధిష్ఠించు రథము.

పోత్రిముఖీమ్ : వరాహముఖము కలది. వరాహావతారుడైన శ్రీమహా విష్ణువు ఆత్మశక్తి వారాహి. ఈ దేవత కంఠమునకు పై భాగమున పురుష వరాహ రూపముగను, కంఠాధోభాగమున దివ్య స్త్రీరూపముగను ఉండును. "వారాహీ పితృరూపా కురుకుళ్ళా బలిదేవతామాతా" అని భావనోపనిషత్.

చిద్ఘనైక సద్రూపాం : స్వతంత్రము, విశ్వసిద్ధి హేతువైనది చిత్ అని శాక్త మతము. అవిద్యా పరిపంధి జ్ఞానస్వరూపము, సుఖస్వరూపము చిత్తని వేదాంతి మతము "కాలత్రయేపి తిష్ఠతీతి సత్ చిత్ జ్ఞానస్వరూపః, సుఖస్వరూపః" భూతభవిష్య ద్వర్తమానకాలములు మూడింటిలోనుండునది "సత్" అనగా ప్రజ్ఞానఘన రూపి ణియు, ఆద్యంతరహితయునగు దేవియని భావము. పరబ్రహ్మస్వరూపిణి యగు శ్రీమాతయొక్క నామరూపభేద మాత్రమేగాని వస్తుతః వారాహి తదభిన్నయని తాత్పర్యము.

'చిద్ఘన' శబ్దముచే మా గురువర్యుల పవిత్రనామస్మరణము చేసిరి. "నామైకదేశానామగ్రహణమ్". పరమేశ్వరి గురుమండల రూపిణి కనుక దేవి చిద్ఘన రూపిణి.

హలముసలాయుధహస్తామ్ : హల ముసలాయుధములు చేతులలో కలది. సంకర్షణుని ఆయుధములు నివియే. చతుర్వ్యూహ నాయకులలో సంకర్షణుడు సంహార కారకుడు. శ్రీమహావిష్ణుని వరాహరూపముయొక్క ఆత్మశక్తియగు వారాహియు సంహారశక్తియే. ఇది చతుర్వ్యూహయుత రూపవర్ణన. తక్కిన రెండు చేతులలో వరాభయముద్రలు. "హలముసలినీ సద్భక్తేభ్యో వరాభయదాయినీ".

శ్రీ దండనాయికామ్ : శ్రీ లలితా పరమేశ్వరి సేనయగు శక్తి గణముల కధినేత్రి.

అంబామ్ : అంబయనగా జగన్మాత గనుక భక్తులకు సదా శుభమునే గూర్చును. ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తుల సమష్టిరూపము గలది.

అవతారిక :

పూర్వశ్లోకములో నుతింపబడిన వారాహీదేవతా మంత్రరూపమే శ్లోకములో వర్ణింపబడుచున్నది.

2. వాగ్భవభూవాగీశీ బీజత్రయఠార్ణవైశ్చ సంయుక్తామ్ ।
కవచాస్త్రానలజాయా యతరూపాం నైమి శుద్ధవారాహీమ్ ॥

తాత్పర్యము: వాగ్భవము, భూబీజము, మరల వాగ్భవము అను మూడు బీజముల తోను, నాలుగు ఠకారములతోను గూడినదియు, కవచము అస్త్రము (బీజములు) స్వాహాకారము గల శుద్ధవారాహికి నమస్కరింతును.

మంత్రం: "ఐం వారాహి ఉన్మత్తభైరవీం ఠః ఐం వారాహీ ఔం ఠః ఠః ఠః"

వ్యాఖ్యానము: మా గురు సంప్రదాయములో ఈ శుద్ధ వారాహీ మంత్రము ఏకాదశాక్షరిగా నున్నది. మేరుతంత్రములో ఇది అష్టాక్షరమనువుగా నున్నది. రెండవ వాగ్భవము ఒక ఠకారము అస్త్రము ఈ మనువులో లేవు. (మేరు 236-441 శ్లో.) మంత్రమహోదధి (7వ, తరంగ 31 శ్లో.)లో గూడా ఈ మనురూపము మేరుతంత్ర ములో వలెనే ఉన్నది. శ్రీవిద్యారత్నాకరములో కూడా ఈ మంత్రము అష్టాక్షరిగానే ఉన్నది కాని దీనిలో వాగ్భవ, భూ, వాగ్భవ బీజములో ఠకారత్రయము కవచాస్త్రములు మాత్రమే కలవు. పై శ్లోకములో చెప్పబడిన మంత్రరూపములోని రెండవ 'ఠ'కారము

స్వాహాకారములు దీనిలో లేవు. ఈ దేవతామంత్రము వివిధ దళములను చేర్చుటచే మాలామంత్రముగాకూడా నున్నది. ఇదియే బృహద్వారాహిగా తంత్రవేత్తలు పరిగ్రహించిరి.

అవతారిక :

ఈ శ్లోకము స్వప్నేశిలేక స్వప్నవారాహీ అను దేవత ధ్యానము.

3. స్వప్నఫలబోధయిత్రీం స్వప్నేశీం సర్వదుఃఖవినిహంత్రీమ్ ।
నతజన శుభకారిణీం శ్రీకిరివదనాం నౌమి సచ్చిదానందామ్ ॥

తాత్పర్యము : స్వప్నఫలములను బోధించుదానవును, సర్వదుఃఖములను నశింప జేయుదానవును, భక్తులకు శుభములను కలిగించుదానవును, వరాహముఖివియు, స్వప్నేశ్వరియునగు నిన్ను నమస్కరింతును.

మంత్రం : "ఓం హ్రీం నమో వారాహీ ఘోరే స్వప్నం ఠః ఠః స్వాహా ॥"

వ్యాఖ్యానము : ఈ దేవి వారాహికి ఉపాంగదేవత, శ్యామవర్ణము కలది. ఖడ్గాంకుశఖేట పాశములను ధరించి అశ్వారూఢయై యుండును.

స్వప్నఫల బోధయిత్రీమ్ : "స్వప్నే శుభాశుభం భావి శాసంతీం భక్తకార్యయోః । దుస్స్వప్నహారిణీం వందే వారాహీం స్వప్న నాయికామ్" (శ్రీవిద్యారత్నాకరః –పు.91).

సచ్చిదానందామ్ : పరమేశ్వరియొక్క రూపాంతరమగుటచే అపరదేవి వలెనే ఈ దేవతయు సచ్చిదానంద, సత్త్వము, చిత్త్వము, ఆనందము గలది సచ్చిదానంద. లేశమైనను దుఃఖస్పర్శ లేనిదియు, అత్యంత సుఖస్వరూపమైనదియు ఆనందము.

అవతారిక :

పూర్వ శ్లోకములో ధ్యానింపబడిన స్వప్నవారాహీ దేవతయొక్క మంత్రము మరికొంత రూపగుణ వర్ణనమీ శ్లోకములో చెప్పబడినది.

4. పంచదశవర్ణవిహితాం పంచమ్యంబాం సదా కృపాలంబామ్ ।
అంచితమణిమయభూషాం చింతితఫలదాం నమామి వారాహీమ్॥

తాత్పర్యము : పదునైదు వర్ణములు గల మంత్రస్వరూపిణియు, పంచమియను పేరుగల తల్లియు, ఎల్లప్పుడును దయగలిగియుండునదియు, ప్రకాశించు మణిమయ భూషణములు కలదియు, కోరిన ఫలములనిచ్చునదియు నగు వారాహిని నమస్కరింతును.

మంత్రం: **"ఓం హ్రీం నమః వారాహీ ఠః ఠః స్వాహా ॥"**

వ్యాఖ్యానము : పంచదశ వర్ణవిహితాం : దండినికి ఉపాంగ దేవతయగు స్వప్న వారాహీ మంత్రములో ప్రణవము, మాయా, నమశ్శబ్దము, దేవీ నామ రూపములు "ఠ" ద్వయము స్వాహాకారములతో పదునైదు వర్ణములు కలవు.

పంచమ్యంబామ్ : పంచమియగు అంబ లేక పంచమియను అంబ. పంచమి అనగా ఐదవది. **"బ్రాహ్మీ, మాహేశ్వరీ చైవ, కౌమారీ, వైష్ణవీతథా, వారాహీచైవ, చేంద్రాణీ, చాముండా సప్తమాతరః"** (అమరము) పై ఏడుగురు మాతృక లలో ఐదవది వారాహీ కనుక పంచమి. బ్రహ్మ, గోవింద, రుద్ర, ఈశ్వర, సదాశివులు సృష్ట్యాది పంచకృత్య నిర్వాహకులు. వీరిలో ఐదవవాడైన సదాశివుని భార్య పంచమి. సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్య, కైవల్యములను ఐదు ముక్తులలో కైవల్యము పంచమము. తదభిన్న అనగా కైవల్యరూపిణియగు దేవి పంచమి.

అంచిత మణిమయభూషామ్ : స్వప్నేశి నానాలంకార భూషితగా ధ్యాన శ్లోకములందు వర్ణింపబడినది. "అశ్వారూఢాం చ వారాహీం నానాలంకార భూషితామ్" అని ధ్యానము.

అవతారిక :

స్తంభినియను దేవతావర్ణము ఇది. ఈ దేవిత విఘ్నదేవి. సాధకులకు విఘ్నములను, ఆపదలను తొలగించునది. మహావారాహికి ఈమె అంగదేవత.

5. విఘ్నాపన్నిర్మూలన విద్యేశీం సర్వదుఃఖవినిహంత్రీమ్ ।
సకలజగత్సంస్తంభనచతురాం శ్రీస్తంభినీం కలయే ॥

తాత్పర్యము : విఘ్నములను, ఆపదలను తొలగించు విద్యకధిదేవతయు, సర్వ దుఃఖములను నశింపజేయునదియు, సర్వలోకములను స్తంభింపజేయునదియు అగు శ్రీ మహాస్తంభిని దేవతను ధ్యానింతును.

వ్యాఖ్యానము : విఘ్నాపన్నిర్మూలన విద్యేశీమ్ : వారాహీపూజలో, జపములో ప్రారంభమునందే విఘ్ననివారణార్థమీ దేవతామంత్రము జపింపబడును. ఈమె వారాహికి సారథి "కిరిచక్ర రథేంద్రస్యస్తంభినీ సారథిః స్మృతా".

సర్వదుఃఖ వినిహంత్రీమ్ : సాంసారిక దుఃఖములను నశింపజేయునది, సంసార బాధానివృత్తియే అపవర్గమని గౌతమసూత్రము "తదత్యంత విమోకోప వర్గః" కనుక ముక్తిప్రదయని ఫలితార్థము.

6. **దశవర్ణరూపమనువర విశదాం తురగాధిరాజసంరూఢామ్ ।**
శుభదాం దివ్యజగత్రయవాసినీం సుఖదాయినీం సదా కలయే ॥

తాత్పర్యము : పది వర్ణములు గల మంత్రరాజముచే వ్యక్తమగునదియు, శ్రేష్ఠమగు అశ్వము నారోహించినదియు, శుభములనొసగునదియు, త్రిలోకములను వశపరచు నదియు, సుఖములను ప్రసాదించునదియునగు దేవిని ధ్యానింతును.

మంత్రం : "ఓం ఐం లం ఐం స్తంభినీ ఐం స్వాహా ॥"

వ్యాఖ్యానము : దశవర్ణరూపమనువర విశదామ్ : మా గురు సంప్రదాయములో స్తంభినీ మంత్రము పదివర్ణములు గలది. ప్రణవ వాగ్భవ, భూవాగ్భవ బీజములు, స్వాహాంతమగు పల్లవ మనువులో నుండును. కొన్ని సంప్రదాయములలో నీ విద్యా స్వరూపము వేరుగానున్నది. శ్రీవిద్యారత్నాకరమునందు బీజత్రయము లేక నమోంతముగా షడక్షరరూపము చెప్పబడినది. దీనికి త్రితారీ సంయోగము కూడ నమోంతముగా చెప్పబడినది.

దివ్యజగత్త్రయవశినీమ్ : వశ్యబీజ సంయుక్తమగుటచే మా సంప్రదాయము లోని దశాక్షర మంత్రరూపము కేవలము స్తంభనవిద్యయే కాక వశ్యవిద్య కూడ అగుచున్నది.

సుఖదాయినీమ్ : చాంద్రబీజముండుటచే ఈ దశాక్షరవిద్య సుఖదాయిని యగుచున్నది. దేవతామూర్తిగా కూడా కేవలము సర్వేంద్రియములను స్తంభించు దేవత మాత్రమే కాక భక్తులకు సుఖములను ప్రసాదించు దేవతయని అభిప్రాయము. ఐహికాముష్మిక కైవల్యరూపమగు సుఖములనిచ్చునది.

అవతారిక :

ఈ శ్లోకము ఉన్మత్తభైరవీ ధ్యానము. ఈ దేవి వారాహికి అంగదేవత.

7. **ఉద్ధర్త్రీక్ష్మాం జలనిధి మగ్నాం దంష్ట్రాగ్రలగ్నభూగోళామ్ ।**
భక్తనతిమోదమానాం ఉన్మత్తాకార భైరవీం వన్దే ॥

తాత్పర్యము : సముద్రమున మునిగిన భూమి నుద్ధరించుచున్నదియు, దంష్ట్రాగ్రమున నున్న భూగోళముతో విరాజిల్లునదియు, భక్తుల నమస్కారము లకు సంతోషించు నదియు, ఉన్మత్తరూపమున నుండునదియునగు భైరవికి వందనములర్పింతును.

మంత్రం : **"ఐం వారాహీ ఔం ఉన్మత్తభైరవీ పాదుకాభ్యాం నమః"**

వ్యాఖ్యానము : "మహార్ణవే నిపతితా ముద్ధరన్తీం వసుంధరామ్ । మహాదంష్ట్రాం మహాకాయాం నమామ్యున్మత్తభైరవీమ్ ॥" (శ్రీవిద్యారత్నాకరః పు.91) అని ఈ దేవత ధ్యానము. ఈమె లఘువారాహియనబడును. శ్రీమహావిష్ణువు వరాహ రూపమునకును ఈ దేవికిని లింగభేదమే కాని ఆకృతిభేదము లేదు. కనుకనే ఈమె వరాహమూర్తియగు మహావిష్ణువు ఆత్మశక్తిగా చెప్పబడినది.

దంష్ట్రాగ్రలగ్న భూగోళామ్ : భూమండలమంతయు తన దంష్ట్రాగ్రమున నిలుపగలిగినదనుటచే మహాదంష్ట్ర మహాకాయయని అభిప్రాయము.

అవతారిక :

లఘువారాహీ మంత్రరూపవర్ణానాత్మకమైనదీ శ్లోకము.

8. **సప్తదశాక్షరరూపాం సప్తోదధిపీఠమధ్యగాం దివ్యామ్ ।**
భక్తార్తినాశనిపుణాం భవభయవిధ్వంసినీం పరాం వన్దే ॥

తాత్పర్యము : పదునేడక్షరములుగల మంత్రస్వరూపమైనదియు, సప్తసముద్రము లనెడు పీఠమున నుండునదియు, భక్తుల కష్టములను తొలగించుట యందు దక్షురాలును, భవభయమును రూపుమాపునదియు నగు పరదేవతను నమస్కరింతును.

మంత్రం : **"గ్లౌం వారాహీ గ్లౌం ఉన్మత్తభైరవీ పాదుకాభ్యాం నమః"**

వ్యాఖ్యానము : **సప్తదశాక్షరరూపామ్ :** వారాహీ (ప్రధానదేవత) మంత్రమునందు 98 వర్ణములుండునని గౌడపాదాచార్యులు పేర్కొనిరి. "అథాష్టోత్తర నవత్యక్షర విశిష్టా కోలవదనా" (శాక్తసూత్రములు)

ఈ దేవతా మంత్రములో 17 అక్షరములే యున్నవి. కనుక ఈమె లఘు వారాహీ. అనగా మంత్రస్వరూపమున మాత్రమే లఘువు, ఆకార మహిమాదులచే అభిన్నమైనది.

అవతారిక :

ఇది తిరస్కరిణీ దేవతాధ్యానము. ఈ దేవత వారాహికి ప్రత్యంగరక్షిణి.

9. నీలతురగాధిరూఢాం నీలాంచిత వస్త్రభూషణోపేతామ్ ।
నీలాభాం సర్వతిరస్కరిణీం సంభావయే మహామాయామ్ ॥

తాత్పర్యము: నల్లని అశ్వమునధిరోహించినదియు, నల్లని వస్త్రభూషణము లను ధరించునదియు, నీలకాంతితో ప్రకాశించునదియు, మహామాయయు నగు తిరస్కరిణీ దేవిని ధ్యానింతును.

మంత్రం : "ఓం నమో భగవతి తిరస్కరిణి మహామాయే మహానిద్రే సకలపశుజన మనశ్చక్షుస్తిరస్కరణం కురు-కురు హుం ఫట్ స్వాహా ॥"

వ్యాఖ్యానము: "నీలం తురంగమధిరుహ్య విరాజమానా నీలాంశుకాభరణ మాల్య విలేపనాఢ్యా । నిద్రాపుటేన భువనాని తిరోదధానా స్వంగాయుధా భగవతీ పరిపాతు సా నః" అని తిరస్కరిణీ ధ్యానము. ఈ దేవత నల్లని వర్ణము కలదియేకాక ఈమె చీకటిచే ఆవరింపబడియుండును. అశ్వము, విమానము, వస్త్రాదులు కూడా నల్లనివే. పైనుదహరించిన ధ్యానములో చెప్పబడిన ఖడ్గమేకాక మోహనమను పేరుగల ధనువు కూడా ఈమె ఆయు ధము. తమోలిప్తమని ఈమె విమానమునకు పేరు. ఈ దేవికి మహామాయ అనియు సంజ్ఞ. యవనికయనియు పేరు.

"ముక్తకేశీం వివసనాం సర్వాలంకార భూషితాం । స్వయోనిదర్శనా న్ముహ్యత్పశువర్గాం స్మరామ్యహమ్ ॥" జుట్టు విరబూసుకొని నగ్నంగా, అన్ని ఆభూషణాలను అలంకరించుకొని, స్వయోనిని దర్శిస్తున్నదై, పశుప్రాయ జీవులను మాయలో ముంచుతున్నదైన తిరస్కరిణీదేవికి నమస్కరిస్తున్నాను.

అవతారిక :

తిరస్కరిణ్యంబా మంత్రరూప ప్రస్తావనమీ శ్లోకములో కూర్చబడినది.

10. సలసంఖ్యమంత్రరూపాం విలసద్భూషాం విచిత్రవస్త్రాఢ్యామ్ ।
సులలితతన్వీం నీలాం కలయే పశువర్గ మోహినీం దేవీమ్ ॥

తాత్పర్యము : ముప్పదియేడు వర్ణములుగల మంత్రరూపమైనదియు, ప్రకాశించు భూషణములు విచిత్రవస్త్రములు ధరించునదియు, సుకుమారమగు దేహము గలదియు, శ్యామవర్ణము గలిగినదియు, పశువర్గమును (సర్వజీవులను) మోహింప జేయునదియునగు తిరస్కరిణిని ధ్యానింతును.

వ్యాఖ్యానము : సలసంఖ్యమంత్రరూపామ్ : సంఖ్యలను అక్షరములచే సంకేతముగా తెలుపు పద్ధతిలో 'య'కారము మొదలు గల వర్ణములలో 'స'కారమేడవది గనుక యేడను సంఖ్యకు సంకేతము. 'ల'కారము మూడవది గనుక 'మూడు' సంఖ్యను తెలుపును. "అంకానాం వామతో గతిః" అను నియమమునుసరించి 'సల' అనగా '37' అని అర్థము.మా గురు సంప్రదాయములో తిరస్కరిణీ మంత్రము సప్తత్రింశద్వర్ణా త్మకము. గౌడపాద మతముననిది ఏబదియారు వర్ణముల మంత్రము (షట్పంచాశ దక్షరైర్విశిష్టాయవనికాతిరస్కరిణీ). శ్రీవిద్యారత్నాకరములో రశ్మిమాల యందు నలువదినాలుగక్షరములు చెప్పబడినవి. మంత్రజపక్రమములో మాత్రము ముప్పదియొక్క వర్ణములు కలవు. ఇట్లీ మంత్ర విషయములో సంప్రదాయ భేదములు కనిపించుచున్నవి.

పశువర్గమోహినీమ్ : మోహనాఖ్య ధనువును ధరించునది కనుక పశువర్గ మోహిని యగుచున్నది. లోకములను నిద్రలో ముంచునది గనుక మోహినియైనది.

అవతారిక :

సకల శత్రునాశంకరియగు కిరాతవారాహీ వర్ణనమీ శ్లోకము.

11. వైరికృతసకలభీకర కృత్యావిధ్వంసినీం కరాలాస్యామ్ ।
శత్రుగణభీమరూపాం ధ్యాయే త్వాం శ్రీకిరాతవారాహీమ్ ॥

తాత్పర్యము : శత్రువులచే ప్రయోగింపబడిన భయంకరమగు కృత్యలన్నింటిని ధ్వంసము చేయునదియు, భయంకరమగు ముఖము కలదియు శత్రువులకు భయము కలిగించు రూపము గలిగినదియునగు కిరాతవారాహిని ధ్యానింతును.

మంత్రం: "ఓం ఖేం ఖేం ఖం ఘ్రుసీం అఘోరమృత్యురూపే ఖేం ఖేం ఖం ఘ్రుసౌః రం రం కిరాతవారాహి ఘ్రుసూం కాలమృత్యురూపే ఖేం ఖేం ఖం ఘ్రుసౌః రం రం కిరాతవారాహి హుం ఫట్ స్వాహా॥"

వ్యాఖ్యానము: కృత్యావిధ్వంసినీమ్ : పరులను సంహరించుటకై మంత్ర హోమాదులచే నుత్పాదింపబడు భయంకరమగు భూతరూపమును కృత్యయందురు. ఈ కృత్య తననుత్పాదించినవారి ఆదేశముననుసరించి వారి ప్రతిపక్షులను సంహరించును. ఇట్టి కృత్యలను శత్రువులు ప్రయోగించినపుడు వానిని నశింపజేయు దేవత ఈ కిరాతవారాహి.

కరాళాస్యామ్ ... భీమరూపామ్ : ఈ కిరాత వారాహి భయంకరమగు రూపముగలది. వరాహముఖి.

ఘోణీఘుర్ఘురనిస్స్వనాంచితముఖాం కౌటిల్య చింతాపరాం
ఉగ్రాం కాలిమకాలమేఘ పటలచ్ఛన్నోరుతేజస్వినీమ్ ।
క్రూరాం దీర్ఘవినీల రోమపటలాం శ్రూయతామీశ్వరీ
ధ్యాయేత్ క్రోడముఖీం త్రిలోకజననీముగ్రాసి దండాన్వితామ్ ॥

వరాహ ఘుర్ఘుర స్వరముతో కూడిన వదనము కలదియు, శత్రువుల కుటిలోపాయములను ఊహించి ప్రతిక్రియలాలోచించునదియు, భయంకర మైనదియు, నల్లదనమనెడు కాలమేఘములతో కప్పబడిన (మెరుపుతీగ వంటి) కాంతి కలదియు క్రూరమైనదియు, పొడవైన నల్లని రోమములు కలదియు, పరమేశ్వరి ఆదేశములను వినుచున్నదియు, త్రిలోకజననియు, సర్వేశ్వరియు, తీవ్రమగు ఖడ్గము దండము ధరించినదియునగు వరాహముకిని ధ్యానింతును.

అవతారిక :

కిరాతవారాహీ మంత్రమీ శ్లోకములో ప్రస్తావింపబడినది.

12. చత్వారింశద్వర్ణకమనురూపాం సూర్యకోటిసంకాశామ్ ।
దేవీం సింహతురంగా వివిధాయుధ ధారిణీం కిటీం నౌమి ॥

తాత్పర్యము : నలువది వర్ణముల మంత్రరూపమైనది, కోటిసూర్య ప్రకాశమానమైనది, సింహవాహనముగలదియు, వివిధాయుధములను ధరించునదియునగు కిరాత వారాహిని నమస్కరింతును.

వ్యాఖ్యానము : సూర్యకోటిసంకాశామ్ : పరమేశ్వరి (శ్రీదేవి) కోటిసూర్య సంకాశ భాసుర కనుక ఆమె రూపాంతరమైన శ్రీ వారాహి కూడ కోటిసూర్య సంకాశయని వర్ణింపబడినది.

సింహతురంగామ్ : దండినీదేవి వాహనములలో వజ్రఘోషమను సింహమొకటి. దండినీరూప భేదమగు కిరాతవారాహి కూడ సింహవాహనయగు చున్నది.

అవతారిక :

ఈ శ్లోకము ధూమ్రవారాహీ స్తుతి రూపమైనది.

13. ధూమాకారవికారాం ధూమానలసన్నిభాం సదా మత్తామ్ ।
పరిపంథియూథహంత్రీం వందే నిత్యం చ ధూమ్రవారాహీమ్ ॥

తాత్పర్యము : పొగవంటి నల్లని రూపము కలదియు ధూమానలమువలె నొప్పు నదియు, ఎల్లప్పుడు మత్తుతోనుండునదియు (గర్వితయు) శత్రుసైన్య మును వధించు నదియునగు ధూమ్రవారాహిని నిత్యము నమస్కరింతును.

వ్యాఖ్యానము : ఈ దేవత ఉగ్రమైనది. గోకంఠమును బెబ్బులివలె, గజ కంఠమును సింహమువలె శత్రుకంఠములను ఛేదించి వారి రక్తపానము, మాంసభక్షణ చేయునది.

అవతారిక :

ధూమ్రవారాహి మంత్రరూపమీ శ్లోకమున సూచింపబడుచున్నది.

14. వర్ణచతుర్వింశతికా మంత్రేశీం సమదమహిషపృష్ఠస్థామ్ ।
ఉగ్రాం వినీలదేహాం ధ్యాయే కిరివక్త్రదేవతాం నిత్యామ్ ॥

తాత్పర్యము : ఇరువదినాలుగు వర్ణములు గల మంత్రమున కధీశ్వరియు, మదించిన మహిషము నారోహించినదియు, భయంకరమైనదియు, నల్లని దేహము గలదియు, శాశ్వతయునగు ధూమ్రవారాహికి నమస్కరింతును.

మంత్రం: **"ఓం ధూం ధూం మృత్యుధూమే ధూం ధూం కాలధూమే ధూం ధూం ధూమ్రవారాహీ హుం ఫట్ స్వాహా ॥"**

వ్యాఖ్యానము : సమదమహిష పృష్ఠస్థామ్ : ఈ దేవత దండినియొక్క రూపభేదమే కనుక ఆమె వాహనమగు మహిషమీమెకును వాహనమగుచున్నది.

"దన్డనాథౌపవాహ్యస్తు కాసరో ధూసరాకృతిః" శ్రీ లలితా పరమేశ్వరి తన సంకల్పముచే స్వదేహమునుండి మంత్రిణ్యాదులనుద్భవింపజేసినట్లే, వీరును ప్రయోజనాపేక్షచే తమనుండియే అంగ ప్రత్యంగ దేవతల నుద్భవింపజేసిరి గనుక ప్రధానదేవత వాహనాదులు వీరికిని వాహనాదులగుచున్నవి. కామ్యభేదముచే వీరు భిన్న రూపములతో, మంత్రవర్ణ భేదములతో సాధకులచే నుపాసింపబడుదురు.

అవతారిక :

పూర్వశ్లోకములలో వారాహీరూప భేదములగు అంగ ప్రత్యంగ దేవతలను స్తుతించి, వారి మంత్రములను సూచించిన తరువాత ఈ శ్లోకములో శ్రీ వారాహీ చక్రము ప్రస్తావింపబడుచున్నది.

15. బిందుగణతాత్మకోణాం గజదళావృత్తత్రయాత్మికాం దివ్యామ్ ।
సదనత్రయసంశోభిత చక్రస్థాం నౌమి సిద్ధవారాహీమ్ ॥

తాత్పర్యము : బిందువు, త్రికోణము, పంచకోణము, షట్కోణము (పక్షాంతరమున షట్కోణయుగ్మము), అష్టదళపద్మము, వృత్తత్రయము, త్రిరేఖాత్మకమగు భూపురముతో శోభించు కిరిచక్రము నధివసించియుండు వారాహిని నమస్కరింతును.

వ్యాఖ్యానము : బిందుగణాత్మకోణాం ... చక్రస్థామ్ : శ్రీచక్రము నవావరణాత్మకము, గేయచక్రము (మాతంగీచక్రము), సప్తకోణాత్మకము కిరిచక్రము (వారాహీచక్రము) పంచావరణాత్మకము. ఇట్టి ప్రాధాన్యక్రమములో రెండేసి ఆవరణలు తగ్గుచున్నవి.

పంచావరణాత్మకమగు కిరిచక్రమునందు త్రికోణము, పంచకోణము, షట్కోణము, అష్టదళపద్మము, శతపత్రము, అనునైదును పంచావరణములు, పరమేశ్వరీ స్థానమగు బిందువు భూపురము ఈ ఆవరణలలో పరిగణింపబడుటలేదు.

కాదినవేత్యాది సూత్రపంక్తులచే కకారము మొదలు మూడవదియగు 'గ'కారము త్రికోణమును, టకారము మొదలైదవదియగు 'ణ'కారము పంచకోణమును ఆరవదియగు 'త'కారము షట్కోణమును (దీర్ఘోచ్చారణముచే పక్షాంతరమైన మరియొక షట్కోణమును) తెలుపును.

గజశబ్దమష్టసంఖ్యను సూచించును కనుక గజదళమనగా అష్టదళము, శతపత్రసహస్రపత్రములు గలది వృత్తత్రయము. ఈ చక్రములో త్రిరేఖాత్మకమగు భూపురము ఆవరణముగా పరిగణింపబడుటలేదు.

శ్రీవిద్యారత్నాకరాది మతమున శతపత్రము సహస్రారము వేరువేరు ఆవరణలుగా పరిగణింపబడినవి. ఆ పక్షములో ఈ చక్రము షడావరణాత్మకము.

కొందరి మతములో అంతఃషట్కోణము బహిఃషట్కోణము వేరువేరు ఆవరణలు శ్లోకములోని తకార దీర్ఘమీ పక్షమున రెండు తకారములను అనగా రెండు షట్కోణములను సూచించును.

16. వారాహీ స్తోత్రమేతద్యః ప్రపఠేద్భక్తిసంయుతః ।

స వే ప్రాప్నోతి సతతం సర్వసౌఖ్యాస్పదం పదమ్ ॥

ఈ వారాహీస్తోత్రమును భక్తియుక్తుడై చదువువాడు శాశ్వతముగా సర్వ సౌఖ్యాస్పదమగు పదమును పొందును.

శ్రీ వారాహీ సహస్ర నామావళిః

ఐ గ్లౌం వారాహ్యై నమః
ఐం గ్లౌం వామన్యై నమః
ఐం గ్లౌం వామాయై నమః
ఐం గ్లౌం బగళాయై నమః
ఐం గ్లౌం వాసవ్యై నమః
ఐం గ్లౌం వసవే నమః
ఐం గ్లౌం వైదేహ్యై నమః
ఐం గ్లౌం వీరసువే నమః
ఐం గ్లౌం బాలాయై నమః
ఐం గ్లౌం వరదాయై నమః 10
ఐం గ్లౌం విష్ణువల్లభాయై నమః
ఐం గ్లౌం వన్దితాయై నమః
ఐం గ్లౌం వసుధాయై నమః
ఐం గ్లౌం వశ్యాయై నమః
ఐం గ్లౌం వ్యత్యాసాయై నమః
ఐం గ్లౌం వఞ్చిన్యై నమః
ఐం గ్లౌం బలాయై నమః
ఐం గ్లౌం వసున్ధరాయై నమః
ఐం గ్లౌం వీతిహూత్రాయై నమః
ఐం గ్లౌం వీతరాగాయై నమః 20
ఐం గ్లౌం విహాయస్యై నమః
ఐం గ్లౌం గర్వాయై నమః
ఐం గ్లౌం ఘనప్రియాయై నమః
ఐం గ్లౌం కామ్యాయై నమః
ఐం గ్లౌం కమలాయై నమః
ఐం గ్లౌం కాఞ్చన్యై నమః
ఐం గ్లౌం రమాయై నమః
ఐం గ్లౌం ధూమ్రాయై నమః
ఐం గ్లౌం కపాలిన్యై నమః
ఐ గ్లౌం వామాయై నమః 30
ఐం గ్లౌం కురుకుల్లాయై నమః
ఐం గ్లౌం కలావత్యై నమః
ఐం గ్లౌం యామ్యాయై నమః
ఐం గ్లౌం ఆగ్నేయై నమః
ఐం గ్లౌం ధరాయై నమః
